వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం 6, ఏప్రిల్, 2023 16 పేజీలు

# పేపర్ లీకేజీలు బిజెపి పనే



లీకేజీల వెనుక నమో సంస్థ కుట్రలు
పోలీసుల కథనం ప్రకారం ఈ కేసులో ఏవన్‌గా ఉన్న బండి
మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

2లో..

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 33
సహర్
ఉ॥ 04 : 41



# అట్టుడికిన హన్మకొండ





2 లో..

- తీవ్ర ఉద్రిక్తతల నడుమ బండి సంజయ్ అరెస్ట్
- పేపర్ ఔట్ కేసులో ఏ1 ముద్దాయిగా బండి
- ఏడు సెక్షన్‌ల కింద కేసు నమోదు
- వాహన అద్దాలను పేపర్లతో కప్పి కోర్టుకు బండి సంజయ్ తరలింపు
- హన్మకొండ మెజిస్ట్రేట్ ఎదుట ప్రవేశపెట్టిన పోలీసులు
- ఈ నెల 19 వరకు రిమాండ్ విధించిన కోర్టు
- కరీంనగర్ జైలుకు తరలింపు

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్ అరెస్టుతో హైటెన్షన్ చోటు చేసుకుంది. బండి అరెస్టును నిరసిస్తూ బీజేపీ శ్రేణులు అడుగడుగునా పోలీసులకు అడ్డుపడటంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కరీంనగర్‌లో బండి సంజయ్‌ను అదుపులోకి తీసుకుంది మొదలు హన్మకొండ కోర్టులో ప్రవేశపెట్టే వరకు పోలీసులకు బీజేపీ శ్రేణుల నుండి తీవ్ర నిరసనలు ఎదురయ్యాయి. సంజయ్‌ను కోర్టుకు తరలించే దారిలో పార్టీ కార్యకర్తలు పోలీసు వాహనాలకు అడ్డుపడటంతో ఇటు పోలీసులు, అటు బీజేపీ క్యాడర్ నడుమ జరిగిన తోపులాట, అరెస్టుల నడుమ హన్మకొండ అట్టుడికి పోయింది.

## ప్లాన్ ప్రకారమే పదో తరగతి ప్రశ్నాపత్రం బయటకు

- ఫోన్ అడిగినా సంజయ్ ఇవ్వలేదు
- తప్పు చేయకుంటే ఫోన్ దాయడమెందుకు
- ప్రశాంత్‌తో బండి వాట్సాప్ కాల్ కూడా మాట్లాడారు
- సంజయ్ డైరెక్షన్‌లోనే పక్కా ప్రణాళిక



**బండి సంజయ్‌పై నమోదు చేసిన కేసులు ఇవే..**

1. సెక్షన్ 120 నేరపూరిత కుట్ర
2. సెక్షన్ 420 చీటింగ్
3. సెక్షన్ 447 అక్రమ చొరబాటు
4. సెక్షన్ 505 1 బి ప్రజలను భయాందోళనలు గురిచేయడం
5. ప్రివెన్షన్ ఆఫ్ మాల్ ప్రాక్టీస్ సెక్షన్ - 4
6. ప్రివెన్షన్ ఆఫ్ మాల్ ప్రాక్టీస్ సెక్షన్ 6 నేరపూరిత చర్య
7. ఐటీ యాక్ట్ 66 డి డివైజ్‌ల ద్వారా మోసపూరిత చర్య

**నిందితులు వీరే..**

- ఏ1 బండి సంజయ్
- ఏ2 ప్రశాంత్ (మాజీ జర్నలిస్టు)
- ఏ3 గుండబోయిన మహేష్
- ఏ4 మైనర్ బాలుడు
- ఏ5 శివ గణేశ్
- ఏ6 పోగు సుభాష్
- ఏ7 పోగు శశాంక్
- ఏ8 దూలం శ్రీకాంత్
- ఏ9 పెరుమాండ్ల శ్రామిక్
- ఏ10 పోతబోయిన వర్షిత్

## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు

మహనీయుల ఆశయాలను స్మరించుకుందాం
జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య



16లో..

ములుగు జిల్లా ప్రభాతవార్త:
బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశం మందిరంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణఆదిత్య బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ఇంటి దొంగలున్నారు.. జాగ్రత్త!



16లో..

- వచ్చే ఎన్నికల్లో ఓడించేందుకు కుట్రలు చేస్తున్నారు
- కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి
- ఆత్మీయసమ్మేళనంలో సంచలన వ్యాఖ్యలు చేసిన రెడ్యానాయక్

మహబూబాబాద్, ఏప్రిల్05, ప్రభాతవార్త
రాష్ట్రంలోని బీఆర్ఎస్ నాయకులలో, కార్యకర్తల్లో వర్గవిబేదాలు లేకుండా అందరు ఒక్కత్రాటిపైకి వచ్చి పనిచేయాలనే ఉద్దేశ్యంతో సిఎం కేసీఆర్ ఆత్మీయసమ్మేళనాలను ప్రవేశపెట్టాడు. అందులో భాగంగా బుధవారం కురవి మండలంలోని అయ్యగారిపల్లిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయసమ్మేళనాన్ని నిర్వహించడం జరిగింది.

## పెంబర్తి వద్ద బండి సంజయ్‌ని తరలిస్తున్న కాన్వాయ్ అడ్డగింత


**లాఠీచార్జి చేసిన పోలీసులు**



2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
జనగామ జిల్లా పెంబర్తి వద్ద హిందీ ప్రశ్నపత్రం లీకైన వ్యవహారంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని అరెస్టుచేసి జనగామ మీదుగా తరలిస్తున్న క్రమంలో పెంబర్తి వద్ద బండిసంజయ్‌ను తరలిస్తున్న కాన్వాయ్‌ను బీజేపీ నాయకులు అడ్డగించడంతో ఉద్రిక్తత నెలకొంది.

# అట్టుడికిన హన్మకొండ



పదో తరగతి పరీక్షల హిందీ ప్రశ్నాపత్రం మంగళవారం లీకైన వ్యవహారం రాజకీయ రచ్చకు దారి తీసింది. ఈ వ్యవహారంలో బీజేపీ తెలంగాణ చీఫ్ బండి సంజయ్‌కు సంబంధాలు ఉన్నాయని పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకోవడం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది.

ఈ కేసులో ప్రధాన నిందితునిగా బండి సంజయ్‌ను చేర్చిన పోలీసులు మంగళవారం రాత్రి కరీంనగర్‌లోని ఆయన నివాసంలో అదుపులోకి తీసుకున్నారు. అనుచరుల ఆందోళనల నడుమ సంజయ్‌ను యాదాద్రి జిల్లా బొమ్మలరామారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కమలాపూర్ పోలీసులు ఆయనపై సెక్షన్ 120, సెక్షన్ 420, సెక్షన్ 447,సెక్షన్ 505 1 బి,సెక్షన్ - 4, సెక్షన్ 6, ఐటీ యాక్ట్ 66 డి సెక్షన్‌ల కింద కేసు నమోదు చేశారు. తర్వాత కోర్టులో హాజరు పర్చడానికి రూపొందించిన రిమాండ్ రిపోర్టులో సెక్షన్ 120ని కూడా నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కరీంనగర్ నివాసంలో బండి సంజయ్ అరెస్టు నుండి హన్మకొండలో రిమాండ్ వరకు అడుగడుగునా బీజేపీ శ్రేణులు భారీ స్థాయిలో ఆందోళనలకు దిగడంతో బుధవారం వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. ఈ సందర్భంగా బొమ్మల రామారంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు, నాంపల్లిలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్, ఎమ్మెల్యే రాజాసింగ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బండి సంజయ్‌కు కోర్టులో హాజరుపర్చడానికి ముందు ఆయనకు పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం పేపర్లతో వాహనాల అద్దాలను మూసి బండి సంజయ్‌ను ఆ వాహనాలలో హన్మకొండలోని మెజిస్ట్రేట్ ఇంటికి తరలించారు. మెజిస్ట్రేట్ ఎదుట సంజయ్‌ను పోలీసులు ప్రవేశపెట్టగా ఈ నెల 19 వరకు న్యాయమూర్తి రిమాండ్ విధించారు. బండి సంజయ్‌ను కరీంనగర్ జైలుకు తరలించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ప్లాన్ ప్రకారమే పదో తరగతి ప్రశ్నాపత్రం బయటకు

(మొదటి పేజీ తరువాయి..)

బండి సంజయ్‌ను తాము మొబైల్ ఫోన్ కావాలని అడిగితే ఇవ్వలేదని నిర్దోషి అయితే ఫోన్ దాయాల్సిన అవసరం ఏముందని వరంగల్ సీపీ రంగనాథ్ అన్నారు. ఫోన్ తెస్తే సగం ప్రశ్నలకు సమాధానాలు దొరికేవన్నారు. ఖచ్చితంగా వాట్సాప్ చాట్, కాల్స్‌ను రికవరీ చేస్తామన్నారు. ప్రశాంత్ పేపర్ పంపాడనే బండి సంజయ్‌ని అరెస్ట్ చేయలేదని వివరణ ఇచ్చారు. బండి సంజయ్ అరెస్టు అంశాన్ని అధికారికంగా ధృవీకరించడానికి బుధవారం మీడియా ముందుకు వచ్చిన సీపీ పేపర్ లీకేజీ అంతా ఓ గేమ్ ప్లాన్‌లా చేస్తున్నారని తెలిపారు. పేపర్‌ను ప్లాన్ ప్రకారం షేర్ చేస్తున్నారని అన్నారు. సోమవారం సాయంత్రం ప్రశాంత్, బండి మధ్య వాట్సాప్ చాట్ జరిగిందన్నారు. ఈ చాట్ మరుసటి రోజు పేపర్లో వచ్చిందన్నారు. ప్రశాంత్‌తో బండి వాట్సాప్ కాల్ కూడా మాట్లాడారు. బండి సంజయ్ డైరెక్షన్‌లోనే లీకేజీ అంతా జరిగిందన్నారు.ఎగ్జామ్స్‌ను రద్దు చేయించాలనే దురుద్దేశ్యం కనిపిస్తోందని సిపి రంగనాథ్ తెలిపారు.మహేష్ ప్రశ్నాపత్రాన్ని బండి సంజయ్‌కు పంపారని, బండి సంజయ్‌కు ఉదయం 11.24 గంటలకు క్వశ్చన్ పేపర్ చేరిందని సీపీ వెల్లడించారు. ఏ2 ప్రశాంత్ ఎమ్మెల్యే ఈటలకు ఉదయం 10.41 గంటలకు పేపర్ పంపాడని సీపీ రంగనాథ్ స్పష్టం చేశారు. ప్రశ్నాపత్రం పంపాక ప్రశాంత్ 149 మందితో మాట్లాడారని, పేపర్ లీక్‌కు ముందురోజు బండి సంజయ్, ప్రశాంత్ చాట్ చేసుకున్నారని,పథకం ప్రకారమే ఇదంతా జరిగిందని సీపీ తెలిపారు. కమలాపూర్ స్కూల్ నుంచి పేపర్ బయటకు వచ్చిందన్నారు.

## పెంబర్తి వద్ద బండి సంజయ్‌ని తరలిస్తున్న కాన్వాయ్ అడ్డగింత

(మొదటి పేజీ తరువాయి..)

పదో తరగతి పరీక్షల హిందీ ప్రశ్నపత్రం మంగళవారం లీకైన వ్యవహారంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని నిందితుడిగా పేర్కొన్న పోలీసులు కరీంనగర్‌లోని ఆయన నివాసం నుంచి అర్ధరాత్రి సమయంలో అరెస్టు చేశారు. అనంతరం ఆయనను యాదాద్రి జిల్లా బొమ్మల రామావరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కమలాపూర్ పోలీసులు ఆయనపై పలు కేసులు నమోదు చేశారు. ఈసందర్భంగా పోలీసులు ఆయనను భువనగిరి జిల్లా జడ్జి నివాసంలో హాజరుపర్చడానికి వెళ్లిన సమయంలో ఇద్దరు న్యాయమూర్తులు సెలవులో ఉన్నారని తెలుసుకుని వరంగల్ తరలించే ప్రయత్నంలో బండిసంజయ్‌ని పోలీసుల హైడ్రామాలో భాగంగా జనగామ జిల్లా పెంబర్తి వద్ద వేరే వాహనంలోకి తరలించే క్రమంలో అదేసమయంలో బండిసంజయ్‌ను పోలీసులు వరంగల్ తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న బీజేపీ నాయకులు అక్కడే వేచి ఉండి అడ్డుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగడంతో పోలీసులు, బీజేపీ నాయకుల మధ్యకొంతసేపు తోపులాట జరగడంతో ఆ ప్రాంతమంతా ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. దీంతో రెచ్చిపోయిన పోలీసులు బీజేపీ నాయకులపై లాఠీచార్జి చేసి చెదరగొట్టి బండిసంజయ్‌ని జనగామ నుంచి లింగాలఘణపురం మండలం పరిధి నెల్లుట్ల, కుందారం, చీటూరు మీదుగా పాలకుర్తికి తరలించారు. పాలకుర్తి ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యపరీక్షలు నిర్వహించి తరలిస్తున్న క్రమంలో పాలకుర్తికి చెందిన బీజేపీ నాయకులు పోలీస్ కాన్వాయ్‌ని అడ్డుకునేందుకు యత్నించారు. దీంతో పోలీసులు బీజేపీ నాయకులు, కార్యకర్తలను చెదరగొట్టి బండిసంజయ్‌ని అక్కడినుంచి పటిష్ట పోలీసు భద్రత నడమ పోలీసు వాహనాల్లో జఫర్‌గడ్ మీదుగా హన్మకొండ వైపుకు తరలించారు.

# పేపర్ లీకేజీలు బిజెపి పనే

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

పేపర్ల లీకేజీల కుట్రలో ఒక రాజకీయ పార్టీ ప్రమేయం ఉండడం దురదృష్టకరం ప్రశ్నా పత్రాల లీకేజీలో రాజకీయ పార్టీ పాత్ర ఉండటం అత్యంత బాదాకరమని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుదవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిజెపి పార్టీ అద్యక్షుడు ఆ పార్టీకి చెందిన సంస్థల సభ్యులు ఉండటం అత్యంత హేయం పేపర్ లీకులతో రాష్ట్రంలో బిజెపి అరాచకాలు సృష్టిస్తున్నదని ఈ కుట్రలో బిజెపి రాష్ట్ర అద్యక్షుడు ఉండటం విచాకరమన్నారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు బిజెపి కుట్ర పన్నుతున్నదన్నారు. పథకం ప్రకారమే ప్రశ్నపత్రాలను లీక్ చేస్తున్నారన్నారు. పథకం పన్ని ఆ నెపాన్ని ప్రభుత్వంపై నెడుతున్నారన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, వారి తల్లిదండ్రుల జీవితాలతో ఆటలు ఆడుకుంటున్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, వారి తల్లిదండ్రులు బజిపిపి ట్రాప్‌లో పడోద్దని విజ్ఞప్తి చేస్తున్నారు. పోలీసులు తమదైన పద్దతిలో లీకేజీలను చేదిస్తున్నారు. కుట్రను బయటికి తీస్తున్నారన్నారు. ఒక పద్దతి ప్రకారమే ఈ లీకేజిలు జరుగుతున్నాయి. తాజా లీకేజిని బట్టి ఈ విషయం మరోసారి తేటతెల్లమైంది. ఇలాంటి చిల్లర రాజకీయాలకు సీఎం కేసిఆర్ భయపడరన్నారు. ఇలాంటి ఎన్నో కుట్రలు, కుతంత్రాలు, రాజకీయాలను తట్టుకొని చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిన కేసిఆర్, ఇప్పుడు తెలంగాణను తెర్లు కానివ్వరన్నారు. మా రాష్ట్రాన్ని, మా ప్రజలను, మా ప్రభుత్వాన్ని ఎలా కాపాడుకోవాలో మాకు బాగా తెలుసన్నారన్నారు. ఒకప్పుడు తెలంగాణ ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర జరిగింది. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర జరిగిందన్నారు. మొన్నటికి మొన్న శ్రీరామనవమి రోజు మత చిచ్చులు పెట్టి ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్ర జరిగిందన్నారు. వరుసగా జరుగుతున్న ఈ కుట్రలన్నింటిని సీఎం కేసిఆర్ చేదిస్తున్నారన్నారు. తెలంగాణను తెచ్చిన సీఎం కేసిఆర్, తెలంగాణను కాపాడుకోవడానికి ఎంతకైనా తెగిస్తారు. మేము వారి వెంట ఉన్నాం. ప్రజలంతా మా వెంటే ఉన్నారు. మా ప్రభుత్వాన్ని ఎలా కాపాడుకోవాలో మాకు బాగా తెలుసన్నారు. మా పాలన ఎలా చేసుకోవాలో మాకు తెలుసున్నారు. మా పరీక్షలు ఎలా నిర్వహించుకోవాలో, మా పిల్లలకు ఉద్యోగాలు ఎలా ఇచ్చుకోవాలో కూడా మాకు తెలుసన్నారు. బిజెపి ఉద్యోగాలు ఇవ్వదు. కానీ, ఉద్యోగాలు ఇస్తున్న తెలంగాణ కాళ్లల్లో కట్టెబెడతదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విభజన హామీలు నెరవేర్చదు నిధులు ఇవ్వదు, అభివృద్ధి సంక్షేమాలను అడ్డుకొంటుందన్నారు. ఇదంతా చేస్తూ ఊరుకోవడానికి మేమేమి చేతులు ముడుచుకొని కూర్చోలేదన్నారు. తెలంగాణ పోలీసులు సమర్థులు. ఇలాంటి సమస్యలు తేల్చేస్తారన్నారు. చట్టం తన పని తాను చేసుకుపోతుంది. దోషులు ఎంతటి వారైన కఠినంగా శిక్షిస్తుందన్నారు. ఇలాంటి ఎన్ని కుట్రలైనా చేదిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, నన్నపునేని నరేందర్, ఆరూరి రమేష్, దివ్యాంగుల సంస్థ చైర్మన్ వాసుదేవరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అంటే ఓ జూటా పార్టీ

**-పేపర్ లీకేజీ సూత్రదారి, పాత్రదారి బండి సంజయ్‌నే**

**-బీఆర్ఎస్‌కు ప్రజా ఆధరణ చూసి ఓర్వలేక బీజేపీ నీచరాజకీయాలు**

**-బీజేపీపై మండిపడ్డ ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 5ః



విద్యార్థుల జీవితాలతో బీజేపీ చెలగాటం ఆడుతుందని తమ స్వార్థ రాజకీయాల కోసం ప్రశ్నా పత్రాల లీకేజీ కుట్రలు చేసి అమాయకులైన విద్యార్థులు, యువత భవిష్యత్తుతో బీజేపీ చెలగాటం ఆడుతుందని బీజేపీ అంటే ఓ జూటా పార్టీ అని, లీకేజీ కుట్రలకు సూత్రదారి, పాత్రదారి బండి సంజయ్ అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం ప్రధాన మంత్రి మోడీ చదువు గురించి అడుగుతుంటే బీజేపీ నాయకులు సమాధానం చెప్పకుండా నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఒక అజ్ఞాని అని మండిపడ్డారు. రాష్ట్రంలో పరీక్షల లీకేజీల వ్యవహారంలో బీజేపీ కుట్ర కోణం ఉందని తమ అనుమానాలు నిజమయ్యాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అబాసు పాలు చేసేందుకు బీజేపీ అగ్రనాయకత్వం చేసిన కుట్రలో భాగమే ఈ పేపర్ లీకేజీ అన్నారు. విద్యార్థులను అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష పార్టీలు లబ్ధిపొందేందుకు నీచ రాజకీయాలు చేస్తున్నారన్నారు. ప్రతి విషయాన్ని రాజకీయం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వంపై దుమ్మెత్తి పోయడం ప్రతిపక్షాలకు అలవాటుగా మారిందని అన్ని విషయాల్లో వాస్తవాలు ప్రజలు గమనిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త పథకాలకు శ్రీకారం చుదుతుండటంతో దేశంలో, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి వస్తున్న ప్రజా ఆదరణ చూసి ఓర్వలేక బీజేపీ చిల్లర రాజకీయాలు చేస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ పార్టీకి తగిన గుణపాఠం తప్పదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, కో-ఆప్షన్ సభ్యులు జావీద్ పాషా, పార్టీ నాయకులు తాళ్లపల్లి యాదగిరిగౌడ్, అక్కిరెడ్డి సంజీవరెడ్డి, కీసర శ్రీనివాసరెడ్డి, తడికమల్ల ప్రభుదాసులు పాల్గొన్నారు.

## మహోన్నత విప్లవ యోధుడు బాబు జగ్జీవన్ రామ్

భద్రాచలం ప్రభాతవార్త:

దేశ స్వాతంత్రం కోసం, సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం, అలు పెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక, మహోన్నత విప్లవ యోధుడు, భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి(జనరల్), ఇన్చార్జి ఆర్సీఓ(గురుకులం) డేవిడ్ రాజ్ అన్నారు. బుధవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా ఐటీడీఏ కార్యాలయంలోని సిబ్బందితో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. జగ్జీవన్ రామ్ 05 ఏప్రిల్ 1908 సంవత్సరంలో బీహార్‌లోని వెనుకబడిన కులంలో పేద కుటుంబంలో జన్మించారు. పేరుందిన స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, రాజకీయ వేత్త, బీహార్‌లోని వెనుకబడిన కులంలో పుట్టిన బాపూజీగా ఆయన ప్రసిద్ధి చెందారు. భారత పార్లమెంటులో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమై ఆల్ ఇండియా డిప్రెషన్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించడానికి వెనుకడేదే లేదని పట్టుబట్టారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారు. తరువాత గ్రామీణ, కార్మిక ఉద్యమాన్ని నిర్వహించి ప్రజలలో చైతన్యం తీసుకువచ్చి వారిలో ఉద్యమ స్ఫూర్తిని నింపారు. అటువంటి మహనీయుని మననం చేసుకొని మనమందరం పనిచేసి మంచిపేరు తెచ్చుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిటిఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ, డిడి ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకురాలు ప్రమీల భాయ్, ఐటీడీఏ కార్యాలయంలోని సిబ్బంది, మల్లికార్జున్, రాందాస్, రంగయ్య, వెంకటయ్య, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# అనుమానం పెనుభూతమై హత్య

### -గొంతు నులిమి భార్యను హత్య చేసిన భర్త

మల్హార్‌రావు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

భార్య మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుందనే అనుమానమే పెనుభూతమై పచ్చని సంసారంలో చిచ్చు రగిలి కట్టుకున్న భార్య హత్యకు దారి తీసి ఆకుటుంబం చిన్నాభిన్నం అయిన సంఘటన మండలంలోని రుద్రరాం గ్రామంలో బుధవారం ఉదయం చోటు చేసుకుంది. కొయ్యూరు పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మూడెత్తుల రమేష్-లక్ష్మీ (30) భార్య, భర్తలు వీరి 15 ఏండ్ల అన్యోన్య దాంపత్యంలో నాలుగు సంవత్సరాలుగా అక్రమ సంబంధం, అనుమానం పెనుభూతమై కలహాలకు దారితీసింది. ఇదే గ్రామానికి చెందిన ఓవ్యక్తితో మృతురాలికి అక్రమ సంబంధం కొనసాగుతుందనే అనుమానంతో భర్త రమేష్ మంగళవారం కొయ్యూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లుగా తెలుస్తోంది. కాగా భర్త రమేష్ అక్రమ సంబంధం ఉందని మానసికంగా వేధిస్తూ నిత్యం తనపై దాడి చేస్తున్నాడిని, అతనిపై మృతురాలు సైతం ఫిర్యాదు చేసింది. గ్రామస్థుల సహకారంతో కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేష్ భార్యభర్తలకు కౌన్సిలింగ్ ఇచ్చి కలిసి ఉండాలని సూచించడతంఠ భర్త రమేష్ భార్యను కాపురానికి తీసుకెళ్లినట్లుగా తెలిసింది. పోలీసులు, గ్రామస్థులు కౌన్సిలింగ్ ఇచ్చిన కొన్ని గంటల్లోనే భార్యభర్తల మధ్య మళ్లీ వాగ్వాదం జరిగింది. బుధవారం తెల్లవారు జామున భర్త రమేష్ భార్యను గొంతు నులిమి హత్య చేసినట్లుగా తెలిపారు. లక్ష్మీ మృతితో కుటుంబంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. తన తల్లి చనిపోయిందని కుమారుడు, కూతురు కన్నీరుమున్నీరయ్యారు. హత్య జరిగిన విషయం తెలుసుకున్న కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, కాటారం ఎస్ఐ చంద్రగిరి శ్రీనివాస్, కొయ్యూర్ పోలీసుల బృందంతో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహన్ని పరిశీలించి



పోస్టుమార్టం నిమిత్తం మహదేవపూర్ సామాజిక ఆసుపత్రికి తరలించారు. మృతురాలు అన్న పుట్ట కుమార్ ఫిర్యాదు మేరకు కొయ్యూర్ ఏఎస్ఐ కుమార స్వామి కేసు నమోదు చేశారు. హత్య కేసును కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అనారోగ్యంతో మహిళ మృతి

### దహన సంస్కారాలకు కృష్ణ చైతన్య సహకారం

చెన్నారావుపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

అనారోగ్యంతో మహిళా మృతి చెందిన సంఘటన చెన్నారావుపేట గ్రామ శివారు రాజీవ్‌నగర్ కాలనీలో నెలకొంది. కాలనికి చెందిన జంగిలి రాణి(40) అనే మహిళా గత కొద్ది రోజుల నుండి తీవ్ర అనారోగ్యానికి గురైంది. చికిత్స పొందినప్పటికి ఆరోగ్యం విషమించి మంగళవారం రాత్రి మృతిచెందింది. మృతురాలుకు కుమారుడు ఉన్నారు.

**దహన సంస్కారాలకు కృష్ణచైతన్య సహకారం..**

కాగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల యువనాయకుడు కంది కృష్ణచైతన్య ఆమె మృతిపట్ల విచారం వ్యక్తం చేశారు. కడు పేదరికంలో ఉన్న వీరి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. అంతేగాక గతంలో సైతం కృష్ణచైతన్య వైద్యానికి తనవంతు సహకారం అందించారు. కాగా దహన సంస్కారాల కూడా నిర్వహించలేని స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి దాత కృష్ణచైతన్య ముందుకు వచ్చి తనవంతు సహాయంగా రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. కాగా పేద కుటుంబానికి అండగా నిలిచిన కృష్ణచైతన్యకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పరామర్శించిన వారిలో కాలనీ పెద్దలు బర్ల దేవదాసు కొనకటి రమేష్, కందిక సునిల్, సొసైటి డైరెక్టర్ జంగిలి రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు నర్మెట్ట సాంబయ్య, అశోక రెడ్డి, సాదునర్సింగరావు, యాదగిరి, కద్దూరి యాకూబ్, జంగిలి సమ్మయ్య, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు మందుల సాగర్, సింగిరెడ్డి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



**ఎస్ఐ సహకారం**

కాగా కడు పేదరికంలో ఉన్న మహిళా అనారోగ్యంతో మృతిచెందడంతో కాలనీ వాసుల ద్వారా విషయం తెలుసుకున్న ఎస్ఐ తోట మహేందర్ విచారం వ్యక్తం చేశారు. కాలనీవాసుల కోరిక మేరకు తనవంతు సహాయంగా అంత్యక్రియలు చేసేందుకు సమాధి చేసే పనులు చేయించారు. ఇందుకు కాలనీ వాసులు ఎస్ఐకి కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర అధక్షుడిపై దాడి చేయడం అమానుషం



చెన్నారావుపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టు పెల్లి శివాజీపై దాడి చేయడం అమా నుషమని ఆరె సంక్షేమ సంఘం అధ్యక్షుడు కౌడగాని రాజీరు అన్నారు. హన్మకొండలో రాష్ట్ర అధ్యక్షుడిపై జరిగిన దాడిని తాము తీవ్రంగా ఖండించామన్నారు. ఈ మేరకు కోనాపురంలోని హనుమాన్ దేవాలయం వద్ద స్థానిక ఆరె కులస్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ కావాలనే కుట్ర పన్ని రాష్ట్ర అధ్యక్షుడిపై దాడి చేశారన్నారు. ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మండల ఉపాధ్యక్షుడు బక్కయ్య, కార్యదర్శి శ్రీనివాసరావు, గ్రామాధ్యక్షుడు వీరయ్య, శంకర్‌రావు, రాజేశ్వర్‌రావు, బుచ్చిబుబు,పాల్గొన్నారు.

## కర్రతో దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

మహముత్తారం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

మండలంలోని చింతలపల్లి గ్రామం నుండి గండాకామారం గ్రామ పంఆచయతీ పరిధిలోని మిషన్ భగీరథ నల్ల కనెక్షన్‌ల గురించి మిషన్ భగీరథ ఏఈకి కోటగిరి శ్రీమాన్ కాంట్రాక్టర్ వివరిస్తుండగా అదే గ్రామానికి చెందిన కలకొండ శ్రావణ్ రెడ్డి అనే వ్యక్తి కర్రతో దాడి చేసినట్లు తెలిపారు. ఈమేరకు శ్రావణ్ రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు మహముత్తారం(అడవిముత్తారం) ఎస్ఐ దాసరి సుధాకర్ తెలిపారు.

## దాతల సహకారంతో జ్వాల యూత్ అండ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయం



మంగపేట రూరల్ ప్రభాతవార్త:

మండంలోని మల్లూరు గ్రామానికి చెందిన బరపాటి జ్యోతి, భర్త పేరు ఏసుబాబు చర్చ్ పాస్టర్, ఈమెకు ఇద్దరు పిల్లలు, జ్యోతి తలలో బ్లడ్ ప్లాట్ అయి ఇన్ఫెక్షన్ అయినది. ఖమ్మం స్పర్శ హాస్పిటల్‌లో వైద్యం కోసం వెళితే ఆపరేషన్ చెయ్యాలి అని అన్నారు. దానికి రూ.1,00,000 వరకు ఖర్చు అవుతుందని అన్నారు. ఈ విషయం తెలుసుకున్న జ్వాల యూత్ వారు దాతల సహకారంతో వీరికి రూ.29వేలు జ్వాలా యూత్ అండ్ ఏటూరునాగారం బ్లెడ్ డోనర్స్ వారి చేతుల మీదుగా వీరికి అందజేశారు. జ్వాల యూత్, ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ మాట్లాడుతూ.. దాతల సహకారం మరువలేనిది. వీరికి సహయాం అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## హత్య కేసును చేదించిన పర్వతగిరి పోలీసులు




పర్వతగిరి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

హత్య కేసును యాక్సిడెంట్ కేసుగా చిత్రీకరించిన ముగ్గురు నింధితులను పర్వతగిరి పోలీసులు అరెస్టు చేశారు. గత నెల 30న ముంజాలకుంట తండాశివారులో జాటోతు శ్రీను అనే వ్యక్తికి ఏదో గుర్తుతెలియని వాహనం యాక్సిడెంట్ చెయ్యగా చనిపోయాడు. అని సమాచారం. అందుకున్న పర్వతగిరి పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టగా అప్పటికే అక్కడికి చేరుకున్న సుమారు 100మంది ముంజలకుంట, దాని చుట్టు పక్కల తండాల గ్రామస్తులు అట్టి సంఘటన యాక్సిడెంట్ అని అట్టి యాక్సిడెంట్ కూడా ముంజలకుంటతండా సమీపంలో గల నిర్మల ఇన్ఫ్రా ప్రాజెక్టు క్రషర్ సంబంధించిన ట్రాక్టర్ అటువైపుగా కొద్దిసేపు క్రితం బాగా అతివేగంగా వెళ్లిందని చెప్పగా ఆ దిశగా విచారణ చేస్తుండగా అట్టి గ్రామస్తులు విచారణకు పోలీసు వారికి సమకరించకుండా అట్టి మృతదేహాన్ని తీసుకొని వెళ్లి క్రషర్ ముందు ఉంచి న్యూసెన్స్ చేశారు. వెంటనే ఇంకా కొంత పోలీస్ సిబ్బందిని పిలిపించుకొని వారందరికీ గ్రామస్తులు సర్ది చెప్పి ఉదయాన్నే ఎంజీఎం మార్చురీకి తరళించడం జరిగింది. అటు తర్వాత విచారణలో భాగంగా మెడికల్ ఎవిడెన్స్, టెక్నికల్ ఎవిడెన్స్, ఫిజికల్ ఎవిడెన్స్ నిశితంగా పరిశీలించి నింధితులను తమదైన శైలిలో విచారించగా నేరం ఒప్పుకోవడం జరిగింది. వివరాల్లోకి వెళితే మృతుడు జాగోతు శ్రీనుకు భార్య శాంతి బిడ్డ కొడుకులు శ్రీనుకు ఐదారు సంవత్సరాల క్రితం పాముకాటు జరగగా అప్పుడు నాటు వైద్యం సరియైన చికిత్స చేయకపోవడం వల్ల గాయం పెద్దదై పుండుగ మారి ఇంట్లో వాళ్లందరికీ ఇబ్బందికరంగా మారేది. దీంతో పాటు మృతునికి బాగా తాగుడు అలవాటు వల్ల రోజు తాగి తన భార్యను, పిల్లలను నానా రకాలుగా ఇబ్బందులు పెట్టేవాడు. ఇంట్లో ఏ సామాను ఉంటే ఆ సామాను తీసుకెళ్లి అమ్ముకొని తాగి వచ్చేవాడు. చాలా సార్లు భార్య పిల్లలను విపరీతంగా కొట్టడం జరిగింది. ఈ క్రమంలో ఎలాగైనా తాగుబోతును వదిలించుకోవాలని ఆలోచించిన భార్య శాంతి తన కూతురు ప్లాన్ వేసి కూతురు యొక్క బెస్ట్ ఫ్రెండ్ అయిన పులిగుజ్జుల విష్ణుతో కలిసి జాటోతు శ్రీనును చంపాలని ప్లాన్ చేసి గత నెలలో చంపించడం జరిగింది. పోలీసులు చాకచక్యంగా కేసు డీల్ చేయడంతో ఇందుకు యత్నించిన పులిగుజ్జు విష్ణు, జాటోతు శాంతి, మైనర్‌లను మామునూరు ఏసీపీ కృపాకర్ అరెస్టు చేసి రిమాండ్‌కు తరళించినట్లు మామునూరు ఏసీబీ అభినందించారు.

## పిడుగుపాటుకు కాడెద్దుల మృతి

పాలకుర్తి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :



పిడుగుపాటుతో వ్యవసాయ కాడెద్దుల మృతిచెందిన సంఘటన మంగళవారంసాయంత్రం చోటుచేసుకుంది. వివరాల్లోకివెళ్లితే మండలంలోని చెన్నూరు గ్రామానికిచెందిన జోగు అశోక్ మంగళవారం సాయంత్రం తన వ్యవసాయ క్షేత్రంలోని ఎద్దులను కట్టేసి ఇంటికి చేరుకున్నాడు. అకాల వర్షం ఈదురుగాలులు, పిడుగులతో రెండు కాడెద్దులు మృతిచెందాయని సుమారు వాటివిలువ 2.50లక్షల విలువ ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు అశోక్ కోరారు.

కాటారం వార్త

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పని చేయాలి

మహాముత్తారం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి సూచన మేరకు తెలంగాణ యూత్ జోడో బూత్ జోడు ఇంచార్జ్ రమేష్ బాబు సూచన మేరకు మహాముత్తారం మండలం కో-ఆప్షన్ మెంబర్ నజీర్ ఖాన్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో యువజన కాంగ్రెస్ యూత్ జోడో బూత్ జోడో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన కార్యక్రమం ప్రతి మండలాల్లో, గ్రామ స్థాయిలో ప్రతి బూతు నుండి ఐదు మంది ఆక్టివ్‌గా పని చేసే ఎన్‌రోలర్స్‌ను నియమించాలని వారు కాంగ్రెస్ బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడం కోసం గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ బూత్ స్థాయిలో గట్టిగా పని చేసి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులను



గెలిపించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మంథని నియోజకవర్గంలో అత్యధికంగా బూత్ స్థాయి ఎన్‌రోల్ చేసి శ్రీధర్‌బాబుకి గెలిపించుకోవాలన్నారు. కాగా ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రవెల్లి విలాస్‌రావు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేవిధంగా ప్రతి ఒక్క యూత్ కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పలిమెల మండల యూత్ అధ్యక్షుడు దందేరా రాజేందర్, మహాముత్తారం మండల యువజన నాయకులు పక్కల రాజబాబు, తాళ్లపల్లి సుధాకర్, మాడెం ప్రసాద్, కొండగోర్ల అశోక్, లింగమల్ల రాజు, బోడ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

మల్హర్‌రావు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్లలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను మండల ఎమ్మార్పిఎస్ అధ్యక్షుడు కేసారపు నరేష్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు దండు రమేష్, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు అక్కపాక సమ్మయ్య, రామిడి గట్టయ్య, ఎండి హజ్మత్ అలీ, రామిడి శ్రీనివాస్, బండి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద ఘటనలో ఒకరిపై కేసు నమోదు

మహాముత్తారం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

మండలంలోని కనుకునూర్-పెగడపల్లి మధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరిపై కేసు నమోదు చేసినట్లు మహాముత్తారం(అడవిముత్తారం) ఎస్ఐ దాసరి సుధాకర్ తెలిపారు. లావుడియా సాయిరాం, లావుడియా కిషన్ నాయక్ అనే వ్యక్తులు కనుకునూర్ నుండి మేకల వ్యాపారం చేసుకొని ప్రేమ్‌నగర్ వెళ్తుండగా సోదర వాగు వద్ద వ్యతిరేఖ దిశలో కాటారం నుండి కనుకునూరు వస్తున్న చీడం చంద్రయ్య అనే వ్యక్తి అతివేగంగా జాగ్రత్తగా వాహనం నడిపి ప్రమాదం చేయడంతో కిషన్ నాయక్‌కు తీవ్రగాయాలు అయినట్లు తెలిపారు. అదేవిధంగా సాయిరాంకు స్వరూపకు గాయాలయినట్లు తెలిపారు. ఈమేరకు చీడం చంద్రయ్యపై కేసు నమోదు చేసినట్ల ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

## ప్రశ్నిస్తే దాడులకు పూనుకోవడం నీచమైన చర్య

**-తీన్మార్ మల్లన్న టీం జిల్లా కన్వీనర్ కౌటం రవి పటేల్**

**-మల్హర్‌లో ఎడ్లబండ్లతో భారీ నిరసన ర్యాలీ**

మల్హర్‌రావు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

తెలంగాణలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తే తీన్మార్ మల్లన్నపై అక్రమ కేసులు పెట్టి ప్రభుత్వం దాడుకలు పూనుకోవడం నీచమైన చర్య అని తీన్మార్ మల్లన్న టీం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ కౌటం రవి పటేల్ కేసిఆర్ ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండలకేంద్రమైన తాడిచర్లలో మల్లన్న టీం మండల అధ్యక్షుడు అర్నీ రాజబాపు, ఉపాధ్యక్షుడు యల్ల మోహన్ ఆధ్వర్యంలో మల్లన్న అరెస్ట్‌కు నిరసనగా ఎడ్ల బండ్లతో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు కరుణాకర్, శ్రీపతి బద్రి నరసయ్య, చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ సరఫరాను అంతరాయం లేకుండా చూడాలి

మహాముత్తారం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



మహాముత్తారం, కోనంపేట, పోలంపల్లి, ములుగుపల్లి ఫీడర్లలో 3ఫేస్ విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని విద్యుత్ ఏఈకి వినతిని అందించినట్లు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. గత 10రోజులుగా 6గంటలు కూడా సక్రమంగా ఉండడం లేదన్నారు. కావున విద్యుత్ అధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. సబ్‌స్టేషన్‌లో అప్రకటిత సిసిలు తీసుకొని విద్యుత్ సరఫరాను సక్రమంగా అందక పొలాలు ఎండిపోతున్నాయని తెలిపారు. కావున విద్యుత్ అంతరాయం లేకుండా నిర్వారామంగా సరఫరాను అందించి పంటలు ఎండిపోకుండా చూడాలని రైతులు కోరారు.

## తెలంగాణలో రజాకార్ పాలన సాగుతోంది

**-బిజేపి నియోజకవర్గ కన్వీనర్ మల్కా మోహన్ రావు**

మల్హర్‌రావు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



తెలంగాణలో రజాకార్ పాలన సాగుతోందని బిజేపి మంథని నియోజకవర్గ కన్వీనర్ మల్కా మోహన్ రావు అన్నారు. బుధవారం బిజేపి నాయకులను కొయ్యూరు పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని ఎలాంటి కేసులు వారెంట్ లేకుండా ఇంట్లోకి ప్రవేశించి అక్రమంగా అరెస్ట్ చేశారని అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, పరీక్ష పత్రాలు లీక్ అవుతూ వాట్సప్‌లో వస్తున్న ప్రభుత్వం పట్టించుకోని అసమర్థత కేసిఆర్ పాలనలో సాగుతోందని ఆరోపించారు. ఇలాంటి ప్రభుత్వ పాలనను ఎండగట్టినందుకే అరెస్ట్‌లకు పూనుకోవడం దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్ట్‌లతో పోరాటాలు అనిచివేయాలని చూస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని కార్యకర్తలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో ఓబిసీ మండల అధ్యక్షుడు గంగాధరి సమ్మయ్య, నారుమళ్ల రంజిత్, వేముల సంపత్, జంగ నారాయణ, మేకల హరీష్, నితిన్, కండెల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్య అధ్యయనంతోనే వికాసం

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :




నిత్య అధ్యయనంతోనే వికాసం అని ఉస్మానియా యూనివర్సిటీ ఆచార్యులు ఆచార్య ఖాసీం అన్నారు. విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అధ్యక్షతన కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ సెమినార్‌హాల్‌లో నిర్వహించిన భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్116వ జయంతి సభలో ముఖ్య అతిథిగా హాజరై బోధన, బోధనేతర సిబ్బంది,పరిశోధకులనుద్దేవించి ప్రసంగించారు. గొప్ప ఆత్మగౌరవం ఉన్న వ్యక్తి బాబు జగ్జీవన్‌రామ్ అని ఆయన రాజకీయ వేత్తకాదు గొప్ప పరిపాలనాదక్షుడు, విద్యావేత్త, దూరదృష్టిగల వ్యక్తి అన్నారు. మహనీయుల జయంతులు కేవలం జరుపుకోవడంతోనే కాకుండా వారి ఆశయాలు, ఆలోచనలు, లక్ష్యాలుమన రక్తమాంసాలలో ఇంకిపోవాలని అన్నారు. సమాజం కోసం మనం చేయాల్సింది అదే అని, వారి జీవితం నేటి యువతకుఆదర్శ ప్రాయం అని కొనియాడారు. సభప్రారంభానికి ముందు దూరవిద్య కేంద్ర ప్రాంగణంలో డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ విగ్రహానికిపూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డా.బీఆర్.అంబేద్కర్ స్టడీస్ కేంద్ర సంచాలకులు డా.ఎల్పీ.రాజ్‌కుమార్ సంయోజకులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఆచార్య టి.మనోహర్, ఆచార్య పి.మల్లారెడ్డి, ఆచార్య వి.రామచంద్రం, విజయబాబు, వెంకటేశ్వర్లు, ఈసం నారాయణ, వరలక్ష్మీ,కనకరత్నం, అయిలయ్య, హనుమంత్, సుజాత, పెండ్లి అశోక్‌బాబు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో జగ్జీవన్‌రామ్ జయంతి

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :

భారతదేశ మాజీ ఉపప్రధాని డాక్టర్ జగ్జీవన్ రామ్‌జయంతి కార్యక్రమం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సామాజిక రాజకీయ బానిసత్వంపై జీవతాంతం యుద్ధం చేసిన వ్యక్తి జగ్జీవన్‌రామ్ అని, ఆయన జీవితం రాజకీయ, సామాజిక చారిత్రక ప్రాధాన్యం కలిగిందని అనారు. కార్యక్రమంలో డాక్టర్ మామిడి లింగయ్య, డా.కనకయ్య, డా.సదాశివ్, డా.చిర్ర రాజు, అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ - బిజెపిల మధ్య పేపర్ లీకేజి వార్

- ప్రశ్నపత్రం లీకుల కేసులో బండి అరెస్టు
- బిఆర్ఎస్ బిజెపి పోటాపోటి నరసనలు, దిష్టిబొమ్మ దగ్ధాలు
- రాజకీయ రణరంగంగా మారిన హన్మకొండ అదాలత్ సెంటర్
- బిజెపి నేతల హౌజ్ అరెస్టులు
- బండి సంజయ్‌పై బిఆర్ఎస్ నేతల తీవ్ర ఆరోపణలు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పేపర్ లీకుల వ్యవహారం చిలికి చిలికి గాలివానై బిఆర్ఎస్- బిజెపి పార్టీల మధ్య యుద్ద వాతావరణం నెలకొంది. హన్మకొండ జిల్లా కమలాపూర్ కేంద్రగా పదో తరగతి తెలుగు, హింది ప్రశ్నపత్రాల లీకేజి వ్యవహారంలో బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ కుట్ర చేశారన్న ఆరోపణలతో బుధవారం బండి సంజయ్‌ని కరీంనగర్‌లో అరెస్టు చేసి హనుమకొండ కోర్టులో హాజరు పరుస్తున్నారనే వార్త హన్మకొండ జిల్లా వ్యాప్తంగా ఉదయమే దావణంలా వ్యాపించడంతో బిజెపి నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హన్మకొండ అదాలత్ సెంటర్‌లో సీఎం కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. దానికి ప్రతిగా బిఆర్ఎస్ నేతలు భారీ సంఖ్యలో అరెస్టు చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకొని వరంగల్ సీపీ రంగనాథ్ ఆదేశాలతో హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మతో సహా బిజెపి నేతలను కార్యకర్తలను బుదవారం ఉదయం నుండి హౌజ్ అరెస్టు చేయడంతో పాటు సంబందిత పోలీస్టేషన్‌లకు కార్యకర్తలను తరలించారు. కాగా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు ప్రభుత్వాన్ని అబాసు పాలు చేయడానికి బండి సంజయ్ కుట్ర పన్నారని భారీగా తరళివచ్చి హన్మకొండ కోర్టు ఆవరణం ముందు గల అదాలత్ అమరవీరుల సెంటర్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం చీఫ్‌విప్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ నేతృత్వంలో భారీగా తరళివచ్చిన బీఆర్ఎస్ కార్యకర్తలు బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడమే కాకుండా అదాలత్ సెంటర్‌లో ఆందోళన చేపట్టి దర్నాకు దిగారు. కాగా బండి సంజయ్‌ని రోజంతా పలు పోలీస్టేషన్లు తిప్పుతూ చివరికి వరంగల్ కోర్టులో హాజరు పరిచే క్రమంలో బండి సంజయ్‌ని తీసుకొస్తున్న పోలీసు కాన్వాయి పైకి బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు, హన్మకొండ కోర్టు అదాలత్ సెంటర్‌లో తీవ్ర నిరసనలు తెలుపుతూ బండి సంజయ్ వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బండి సంజయ్‌ని తీసుకొస్తున్న పోలీస్ వ్యాన్ బిఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. కాగా కొందరి బిఆర్ఎస్ కార్యకర్తలు బండి సంజయ్ వాహనాన్ని చుట్టుముట్టి దాడిచేసే ప్రయత్నం చేస్తుండగా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారన్న ఆరోపణలు బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు. ఎట్టకేలకు బండి సంజయ్‌ని కోర్టులో హాజరుపరిచి పదో తరగతి ప్రశ్నపత్రాలు పేపర్ లీకులో ఏ-1గా చేర్చి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. కాగా బిఆర్ఎస్, బిజెపి కార్యకర్తల నిరసనలు, ర్యాలీలు, ధర్నాలతో, దిష్టిబొమ్మల దగ్ధాలతో హన్మకొండ జిల్లా కేంద్రం రాజకీయ రణరంగంగా మారింది. కాగా ప్రశ్నపత్రాలు పేపర్‌లీకులను రాజకీయ హస్త్రంగా పార్టీలు బిజెపి టిఆర్ఎస్ పార్టీలు హస్త్రంగా ఉపయోగించు కుంటున్నాయన్న ఆరోపణలు ప్రజల నుండి వెల్లువెత్తుతున్నాయి. ఏదేమైనా తెలంగాణ బిజెపి పార్టీకి అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్ పదో తరగతి ప్రశ్న పత్రాల లీకేజీల సుత్రదారుడిగా ఆరోపణలు ఎదుర్కోవడం తెలంగాణ రాష్ట్ర ప్రజలను, బిజెపి పార్టీని ఒక కుదుపు కుదిపింది. కాగా పబ్లిక్ సర్వీస్ కమీషన్ ప్రశ్న పత్రాలు లీకుల నుండి పది ప్రశ్నపత్రాల లీకుల వ్యవహారం విద్యార్థి లోకాన్ని నెవ్వెర పరుస్తుంది. ప్రశ్నపత్రాల లీకులతో బిజెపి బిఆర్ఎస్‌ల మధ్య మరింత వార్ పెరిగి భవిష్యత్‌లో మరింత ఉద్రిక్తత పరిస్థితులు నెలకొంటాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా బిజెపి శ్రేణులు మాత్రం ఇదంత బిఆర్ఎస్ నేతల కుట్రే అని చెబుతుండగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు మాత్రం చట్టం తన పని తాను చేస్తుందని పోలీసుల విచారణలో బిజెపి రాష్ట్ర అద్యక్షుడు బండి సంజయ్ కుట్ర దిగి ఉందని తేలడంతో పోలీసులు అరెస్టు చేశారని తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అబాసు పాలు చేయడానికి బండి సంజయ్ ఒక ఎంపిగా ఉండి పేపర్ లీకేజి వ్యవహారంలో ఉండటం సిగ్గుచేటని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు బండి సంజయ్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోటాపోటి నిరసనలు, ర్యాలీలు, పత్రికా సమావేశాలతో తీవ్ర ఆరోపణలతో హన్మకొండలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను వెంటనే విడుదల చేయాలి

రాయపర్తి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని వెంటనే విడుదల చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు వడ్లకొండ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బండి సంజయ్ అక్రమ అరెస్టుకు నిరసనగా బుధవారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై రాస్తారోకో చేసి రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న అర్ధరాత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ని అక్రమ అరెస్టులు చేసి పోలీసులు కాన్వాయ్‌లోనే తిప్పుతూ ఎక్కడికి తీసుకెళ్తున్నారో తెలపకుండా పోలీసులే బీఆర్ఎస్ కార్యకర్తలుగా మారి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెవైఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అధికార మదంతో పోలీసులు లాటిచార్జీ కేసులకు బిజెపి భయపడదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు బిక్షంనాయక్, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె అనిల్, బిజెవైఎం జిల్లా కార్యదర్శులు రాపాక ప్రశాంత్, బిజెపి నాయకులు రావుల అనిల్, తాళ్లపెల్లి సందీప్, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి సుమన్, బీసీ మోర్చ మండల అధ్యక్షులు గణేష్ బండారి దినేష్, గారే అశోక్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని కృషి చేసిన మహానేత జగ్జీవన్‌రామ్

- నివాళ్లర్పించిన చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్‌రామ్ అని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. బుధవారం జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా అంబేద్కర్ భవన్లో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల రహిత సమాజ కోసం తన జీవితాంతం కృషి చేసిన బడుగు బలహీన వర్గాల నేత డా.బాబు జగ్జీవన్‌రామ్ అన్నారు. డా.బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలు ప్రతి ఒక్కరు స్మరించుకొని వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత బాబు జగ్జీవన్‌రామ్ అన్నారు. తర తరాలుగా సమాజిక ఆర్ధిక వివక్షకు గురవుతున్న దళిత సమాజాభివృద్ధికి గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతున్నదని, జగ్జీవన్‌రామ్ వంటి మహనీయుల ఆశయాల సాధన దిశగా దళిత బందు వంటి పథకాలను అమలు చేస్తున్నదన్నారు. తద్వారా సామాజిక ఆర్ధిక రంగాల్లో దళితుల ఆత్మగౌరవాన్ని అత్యున్నతంగా నిలిపింఏదుకు ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్, జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్‌బాబు, కూడా చైర్మన్ సుందర్‌రాజ్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అజీజ్‌ఖాన్, హనుమకొండ జిల్లా అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో వాసుచంద్ర, దళిత సంఘాల నాయకులు, కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

పర్వతగిరి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



మండలంలోని వడ్లకొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రముఖ స్వతంత్ర్య సమరయోధుడు భారత తొలి ఉప ప్రధాని బాబుజగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు గనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజుయాదవ్, ఉపసర్పంచ్ ఉప్పలయ్య, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

**కేవీపీఎస్ ఆధ్వర్యంలో:** స్వాతంత్ర్య సమరయోడు భారతతొలి ఉపప్రధాని బాబుజగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను కేవీపీఎస్ సంఘం ఆధ్వర్యంలో పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలోని వెనకబడిన కులంలో జన్మించిన బాబుజగ్జీవన్‌రామ్ తాను స్వయంగా కుల వివక్షను ఎదుర్కొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పొడేటి దయాకర్, మండల కన్వీనర్ ఆబర్ల రాజు, గడ్డం ఏకాంబరం, రాములు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు వరం కళ్యాణలక్ష్మి

రాయపర్తి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి పథకం వరం లాంటిదని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని తిర్మలాయపల్లి గ్రామం తెట్టెకుంటతండాలో ఇటీవల వివాహాలు అయిన లబ్ధిదారులకు ఇస్లావత్ కౌసల్యకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకం నుండి మంజూరు అయిన 100116 రూపాయల చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. కళ్యాణలోక్ష్మి పథకంతో ప్రతి ఆడపిడ్డకు కేసిఆర్ మేనమామ అయ్యారని అన్నారు. కళ్యానలక్ష్మి పథకం దేశానికే ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గజవెల్లి అనంతప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు దోకుడు దేవేందర్, మాజీ సర్పంచ్ వాసపాక కుమారస్వామి, పార్టీ ముఖ్య నాయకులు చిన్నపాక యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబుజగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

రాయపర్తి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

భారత తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహానికి తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా నాయకులు గబ్బెట పెద్దబాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య, మండల సీనియర్ నాయకులు సరికొండ కృష్ణారెడ్డి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు శ్రీనివాస్, రాయపర్తి గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చ రమేష్, మాజీ సర్పంచ్ అయిత ఉప్పలయ్య, గుగులోతు యాకోబ్, నాయక్, మునావత్ వెంకట్‌నాయక్, యాకన్న, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**నర్సంపేట, ఏప్రిల్ 05, ప్రభాతవార్త**

ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డా.బాబు. జగ్జీవన్‌రావు 116వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ చరిత్రలో దశాబ్ధాల తరబడి అనేక పదవులు నిర్వహించడమే కాకుండా ఎంతో మంది అగ్రవర్ణాల నాయకులు ఉన్నప్పటికి చరిత్ర తిరగరాసిన వారిలో జగ్జీవన్‌రావు ఒకరరన్నారు. భారత దేశ రాజకీయాంలో అర్ధ శతాబ్ధం పైగా అగ్రసేని నేతగా శాసన సభ్యత్వం మొదలుకొని దేశ ఉప ప్రధానిగా వరకు ఎన్నో పదవులు అలంకరించిన యోధుడు అసమాన ప్రజ్ఞ పాటవాలు కనబరిచి ఘన విజయాలు సాధించిన మహోన్నత్మా జాతీయ నాయకుడు బాబు జగ్జీవన్‌రావు అన్నారు. కావున ప్రతి ఒక్కరు ఆశయ సాధన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూవో రాజమణి, వంశీ, పల్లవి, రజిత, మధురిమ, శ్రీవల్లి, శైలజ, నీల ప్రణిత, నవ్య, కావ్య, శ్రీరామ తదితరులు పాల్గొన్నారు.

**దళిత ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో...**

డా.బాబు జగ్జీవన్‌రావు 116 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి నర్సంపేట



దళిత ప్రజా సంఘాల జేఏసీ బాబు జగ్జీవన్‌రావు భారతరత్న ఇవ్వాలని దళిత సంఘాల జేఏసీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జేఏసీ కో కన్వీనర్ కోట డేవిడ్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో గద్ద వెంకటేశ్వర్లు, కల్లెపెల్లి ప్రణయ్‌దీప్, గుంటి వీరప్రకాష్, తడుగుల విజయ్, మైనూ శోభన్ తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....**

నెక్కొండ మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ భవనంలో బాబుజగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు ఈదునూరి యాకోబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో వడ్డూరి కుమారస్వామి, గారే శ్యాంప్రసాద్, ఈదునూరి శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొనిజెటి బిక్షపతి, మాజీ ఉప సర్పంచ్ కుసుమ చెన్నకేశవులు, శ్రీరంగం సంపత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో...**

**బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి....**

స్వర్గీయ మాజీ ఉప ప్రధాని బాబుజగ్జీవన్‌రామ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో బాబుజగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు గొప్ప సంఘ సంస్కర్త, రాజకీయ వేత్త అన్నారు. భారత పార్లమెంట్‌లో వివిధ మంత్రి పదవులు నిర్వహించి దేశ ఉప ప్రధానిగా వ్యవహరించారన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. అనంతరం మండల కేంద్రం బీసీ హాస్టల్‌లో బాబుజగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, రాజు, సుకుమార్, సోమారాణి, సురేష్, కోటి, బషీర్, కిరణ్, రమేష్ కర్ణాకర్, సంతోష్, కృష్ణమూర్తి, సందీప్, సునిత, అనిత తదితరులు పాల్గొన్నారు. ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, సిద్దు రాజు, ప్రశాంత్ వంశీ పాల్గొన్నారు.

# బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం అరెస్టు అయిన బీఆర్ఎస్ నాయకులు




**నర్సంపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

లీకేజి నేరానికి పాల్పడిన కరీంనగర్ ఎంపి బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి, ఎంపి పదవి నుండి వెంటనే భర్తరప్ చేసి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక టౌన్ సిఐ పులి రమేష్‌గౌడ్, ఎస్ఐ బి.రవీందర్ ఆధ్వర్యంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుంటి కిషన్, కౌన్సిలర్ దార్ల రమాదేవి, బిఆర్ఎస్‌కేవి జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, గ్రంధాలయ డైరెక్టర్ పుట్టపాక కుమార్, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు రావుల సతీష్, దేవోజు సదానందం, ఐలోని శ్రీనివాస్, దేవోజు హేమంత్, ఠాగూర్ జిత్తులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌నకు తరళించారు.

**దుగ్గొండిలో...**

పదో తరగతి వార్షిక పరీక్షల పేపర్ లీకేజిపై బిఆర్ఎస్ ఆధ్వర్యంలో దుగ్గొండి పోలీస్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ పేపర్ లీకేజి చేసిన వారిని వెంటనే విచారణ చేసి చర్యలు తీసుకొని అరెస్టు చేయాలన్నారు. విద్యార్థులకు న్యాయం జరిగేవిధంగా చేయాలన్నారు. పేపర్ లీకేజి కావడంతో విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రేవూరి సురేందర్‌రెడ్డి, నీలం పైడయ్య, తోకల నర్సింహారెడ్డి, యాదగిరి సుధాకర్, గుండెకారి రంగారావు, కూస రమేష్, కక్కెర్ల ప్రమోద్, సుమన్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో బిఆర్ఎస్, బిజెపిలు చలగాటం: దొంతి

**చెన్నారావుపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

రోజుకో లీకేజిల డ్రామాలతో రాష్ట్రంలోని బిఆర్ఎస్, దేశంలోని బిజెపి ప్రభుత్వాలు విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడుతున్నాయని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. హాత్‌సే హాత్ జోడో యాత్ర బుధవారం మండలంలోని ఖాదర్‌పేట, గొల్లబామతండా, సూర్యపేటతండా, గొల్లపల్లి తండా, అడ్డబాటు తండాలో కొనసాగింది. ఆయా ప్రాంతాల్లో యాత్రకు జనం ఉత్సాహంగా తరలి వచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ అభివృద్ధిని పక్కనపెట్టి ప్రభుత్వాలు లీకేజిలతో కాలం గడుపుతున్నారన్నారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించక ప్రభుత్వాలు కేవలం ప్రకటనలకే పరిమితమయ్యాయన్నారు. ఎన్నో ఆశలతో సిద్దమైన విద్యార్థులు లీకేజిల ప్రకంపణలు చిన్నాబిన్నం చేస్తున్నాయన్నారు. రాత్రిబగళ్లు అనక పరీక్షకు సిద్ధం అవుతున్న విద్యార్థులు లీకేజీలు గుదిబండగా




మారాయన్నారు. ఇందుకు ఆ రెండు పార్టీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

**రాభోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే..**

కాగా రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే ప్రజలకు నిజమైన లబ్ధి జరుగుతుందన్నారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఉపాధిహామి పథకం ద్వారానే రాష్ట్రంలో పనులు జరుగుతున్నాయన్నారు. అంతే తప్పా ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజలకు చేసిందేమి లేదన్నారు. రానున్న కాంగ్రెస్ హయాంలో రూ.500 గ్యాస్ సిలెండర్, రూ.రెండు లక్షల రైతు రుణమాఫి, రూ.15వేలతో రైతుబంధు, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, భూమి లేని ఉపాధి కూలీకి రూ.12వేలు, ఉచిత వైద్యానికి రూ.ఐదు లక్షలు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. ఇందుకు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పించాలని వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్‌నాయక్, కార్యనిర్వాహక అధ్యక్షులు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షులు రమేష్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, వెంకటరెడ్డి, ఉప్పుల దేవేందర్, సుదర్శన్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గూడ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




# బండి సంజయ్ అరెస్టుపై మండిపడ్డ బిజెపి శ్రేణులు



**నర్సంపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టుపై నర్సంపేట నియోజకవర్గ బిజెపి శ్రేణులు మండిపడ్డారు మాజీ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నర్సంపేట అంబేద్కర్ సెంటర్‌లో వారు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక ఎంపిని కారణం చెప్పకుండా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. కేసిఆర్ చెప్పినట్లు పోలీసులు వెన్నెముక లేకుండా వ్యవహరిస్తున్నారన్నారు. పేపర్ లీకేజీ వ్యవహారంలో ప్రభుత్వ అసమర్ధతను కప్పి పుచ్చుకోవడానికి తప్పు దోవపట్టించడానికి నిదర్శనం బండి సంజయ్ అరెస్టు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజు, కల్వచర్ల రామాంజనేయ, పట్టణ ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి, జిల్లా నాకులు పంజాల రాము, దుగ్యాల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో..**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్‌ను అక్రమ అరెస్టుకు నిరసనగా మండలంలోని గిర్నిబావిలో బిజెపి నాయకులు వరంగల్- నర్సంపేట రహదారిలో ధర్నా నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ ధర్నాతో ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోయాయి. పోలీసుల చొరవతో ధర్నాను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు చుక్క రమేష్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు నల్లబెల్లి సుదర్శన్, మండల ప్రధాన కార్యదర్శి ముకిడె ప్రభాకర్, ఏరుకొండ కర్ణాకర్, గొల్లపల్లి రాము, దేవేందర్‌రెడ్డి, వడ్డెపెల్లి కృష్ణ, గుగోలు ప్రతాప్‌రెడ్డి, పెండ్యాల సతీష్, పొగాకు దేవేందర్, కక్కెర్ల రమేష్, తిరుపతి, బందెల కొమ్మాలు, రమేష్, దూలం తిరుమలేష్, స్వామి, బిక్షపతి, సాయిరెడ్డి, అశోక్, అర్షం రాజయ్య, బొటికె యుగేందర్, బిట్ల సుదర్శన్, మలహల్‌రావు, క్యాతం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టును నిరసిస్తూ బిజెపి శ్రేణుల ధర్నా



**చెన్నారావుపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రం చెన్నారావుపేటలో ఆ పార్టీ శ్రేణులు బుధవారం ధర్నా చేపట్టారు. రాష్ట్ర అధ్యక్షుడిపై అర్ధరాత్రి అమానుషంగా అరెస్టు చేశారన్నారు. ప్రజాస్వామ్య బంగారు తెలంగాణలో నిరంకుశ పాలన సాగుతుందని వారు ఆరోపించారు. ప్రధాన రహదారిపై బైఠాయించి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. అరెస్టులు, బెదిరింపులకు భయపడేది లేదన్నారు. ప్రభుత్వం ఇలానే వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరీక్షల నిర్వహణ బాధ్యత కేంద్రానిదా .. రాష్ట్రానిదా ..?

## -రాష్ట ప్రభుత్వం తప్పును ప్రశ్నించినందుకే బండి సంజయ్ అరెస్టు ... బిజేపీ

గోవిందరావుపేట, ప్రభాతవార్త: బిజేపీ రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ అక్రమ అరెస్టుకు నిరసనగా గోవిందరావుపేట మండలంలోని పసరా మండల ప్రధాన కార్యదర్శి మెరుగు సత్యనారాయణగౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తక్కు లపల్లి దేవేందర్‌రావు మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం కేసిఆర్ అక్రమ అరెస్టులతో ఎన్ని నిర్బంధాలు చేసినా బిజేపీ ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతూనే ఉంటుందని, ప్రజా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. రాష్ట్రంలో పరీక్ష పేపర్లు లీకేజీ అవుతున్నాయని, ఈ లీకేజీ వ్యవహారంలో ప్రభుత్వ అధికారుల పాత్ర ఉందని, రాష్ట్రంలో నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సిట్టింగ్ జడ్జితో ప్రశ్నా పత్రాల లీకేజీపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నాపత్రాల లీకేజీ విషయంలో బిజేపీని విమర్శించడం, నాయకుల అవివేకానికి నిదర్శనమని, రాష్ట్రంలో ఉన్న బిజేపీ ప్రభుత్వమా లేక, బీఆర్ఎస్ ప్రభుత్వమా అని ప్రజల గందరగోళానికి గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 10వ



తరగతి పరీక్షలలో, లీకేజీ అయిన విషయంలో బండి సంజయ్ బాధ్యులు ఎలా అవుతాడని, లీకేజీ విషయంలో ప్రశ్నించినందుకే రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ఆరోపణలు చేస్తూ అక్రమ అరెస్టుకు పాల్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గుల చంద్రమౌళి, ఆకుతోట ప్రవీణ్‌బైరీ, మహేందర్‌రెడ్డి, గట్ల రాజు, రవిశంకర్, కంచర్ల చంద్రశేఖర్, శ్యామల శ్రీనివాస్, కన్నబోయిన కొమురయ్య, ఎర్రగడ్డ నాగేశ్వరరావు, మురళి, కొమురయ్య, పాల్గొన్నారు.

# రెడ్డి కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలి

## -రెడ్డి ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు గోపు జయపాల్‌రెడ్డి



గోవిందరావుపేట ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి రెడ్డిల అభివృద్ధి కోసం కృషి చేయాలని రాష్ట్ర రెడ్డి ఐక్య కార్యాచరణ కమిటీ అధ్యక్షులు గోపు జైపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పసర గ్రామంలోని పీఎస్ఆర్ గార్డెన్‌లో మండల రెడ్డి సంఘం విస్తృత స్థాయి సమావేశం మండల అధ్యక్షులు బొబ్బి మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోపు జైపాల్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. 2018 ఎన్నికలకు ముందకు టిఆర్ఎస్ ప్రభుత్వం రూ.5వేల కోట్ల నిధులతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి అభివృద్ధి కోసం కృషి చేస్తామని మేనిఫెస్టోలో పెట్టి ఇప్పటివరకు అమలుపరచకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి మేనిఫెస్టోలో రూపొందించిన ప్రకారంగా రూ.5వేలకోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర రెడ్డి ఐక్య కార్యాచరణ కమిటీ డిమాండన చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి ఐక్య కార్యాచరణ కమిటీ అధికార ప్రతినిధి నల్ల సంజీవరెడ్డి, హైకోర్టు సుప్రీం కోర్టు అడ్వకేట్ పిట్ట శ్రీనివాసరెడ్డి, ములుగు జిల్లా ఐక్య కార్యాచరణ కమిటీ అధ్యక్షులు పల్లె జయపాల్‌రెడ్డి, మహిళా సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు సంధ్యారెడ్డి, ఎంపీపీ శ్రీనివాసెడ్డి, సర్పంచ్ రెగురి రవీందర్‌రెడ్డి, మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు మేడ ఆదిలక్ష్మి, మండల కమిటీ మహిళా సభ్యులు కందాల పద్మ, యాస పూలమ్మ, గాలి వినోద, అంతిరెడ్డి రమాదేవి, చాపల ఉమాదేవి, సామా సమ్మక్క, యాస పూలమ్మ, పింగిలి మమత, సుంకరి రాధా, యమునా, మిరియాల సమ్మక్క, మందాడి పుష్ప, బొనగా లక్ష్మి, అంతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, చింతల లింగారెడ్డి, యానాల వెంకటరెడ్డి, కొత్త సుదాకర్‌రెడ్డి, కట్కూరి భగవాన్‌రెడ్డి, జొన్నలగడ్డ మోహన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, దేవేందర్ రెడ్డి, రావుల సంపత్‌రెడ్డి, ఏనుగు శేఖర్‌రెడ్డి, మిర్యాల యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు చాలా గొప్పవి

## -ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి



గోవిందరావుపేట ప్రభాతవార్త: బహుభాషా కోవిదుడైన బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు చాలా గొప్పవి, ఉన్నతమైనవని ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు గౌరవ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల అలంకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. అంటరానితనం నిర్మూలనకు ఎంతగానో కృషి చేసిన సంఘ సంస్కర్త అన్నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేయనైనది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గుండబోయిన నాగలక్ష్మి, చాపల ఉమాదేవి, గోపిదాస్ ఏడుకొండలు, కో ఆప్టేడ్ మెంబర్ మహమ్మద్ బాబర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ అరెస్ట్ అప్రజాస్వామికం



కన్నాయిగూడెం ప్రభాతవార్త: బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ని మంగళవారం రాత్రి కరీంనగర్‌లో పోలీసులు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ మండల బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేవారు. ఈ సందర్భంగా చిలుముల ప్రవీణ్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును చూస్తే నిజామ్ నిరంకుశ పాలనకు నిదర్శనం అని ఆయన అన్నారు. ప్రజాప్రతినిధిగా పార్లమెంట్ మెంబర్‌గా ఉన్నటువంటి బండి సంజయ్‌ని అరెస్టు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. కేసీఆర్ కూతురును సంబంధించినటువంటి లిక్కర్ స్కామ్‌ను, టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజ్ కేసును ప్రజల నుండి దారి మరల్చడానికి, బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రయత్నం చేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకొని అసత్య ప్రచారం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎలగందుల నర్సింగరావు, బూత్ అధ్యక్షులు రెడ్డి సుమన్, మండల యువ నాయకులు అగ్గు వెంకటేష్, ఎల్లోల్ల నాగేష్, కందుకూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## బండి సంజయ్ అరెస్టు అప్రజాస్వామికం

### బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్



వెంకటాపూర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : బిఆర్ఎస్ పాలకుల అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్‌ను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ అన్నారు. బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో ప్రభుత్వ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జవహర్ లాల్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులు, ఉద్యోగులు, నిరుపేదలు, నిరుద్యోగులు, విద్యార్థులు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరి జీవితాలతో ఆడుకుంటుందని ఆరోపించారు. టిఎస్‌పిఎస్‌సి లీకేజీలు, ఎస్ఎస్‌సి పేపర్ లీకేజీ, కేసిఆర్ కుమార్తె కవిత లిక్కర్ స్కాంలను పక్కదారి పట్టించడానికి బండ సంజయ్ ని అరెస్టు చేశారని అన్నారు. ఈ కార్యక్రమం బిజెపి నాయకులు ధరం సోత్ ప్రేమ్ సింగ్, ఎలకంటి రాజు, బోడ నరేష్, యువమోర్చ నాయకులు పల్లెర్ల సతీష్, రెడ్డి రంజిత్, పైడాకుల మల్లేశ్, కాసర్ల సురేశ్, జంబోజు బ్రహ్మచారి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి జేఏసి రాష్ట్ర అధ్యక్షులు జయపాల్ రెడ్డికి సన్మానం

ములుగు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :




రెడ్డి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులుగా నియామకమైన గోపు జయపాల్ రెడ్డి మొదటి సారిగా ములుగు జిల్లా కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా ములుగు జిల్లా రెడ్డి జేఏసి అధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో ఆయనను శాలువా, పూలమాలలతో బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గోపు జయపాల్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి కార్పోరేషన్ ను ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలని, నిరుపేద విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేయూతనందించాలని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో రెడ్డి జేఏసి ములుగు జిల్లా అధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కామిడి సతీష్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు హన్మంత్ రెడ్డి, హైదరాబాద్ రెడ్డి సంఘం నాయకులు నల్ల సంజీవ రెడ్డి, రెడ్డి జేఏసి నాయకులు నేతాని ఆదిరెడ్డి, బొక్క మహేందర్ రెడ్డి, వేముల సమ్మిరెడ్డి, గట్ల శ్రీనివాస్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



**మహబూబాబాద్, ఏప్రిల్05, ప్రభాతవార్త**

వివక్షతతో పోరాడి ఉన్నతస్థానానికి ఎదిగిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబూ జగ్జివన్‌రామ్ అని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని బాబూ జగ్జివన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కలెక్టర్ శశాంకతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పత్తిపాకరోడ్‌లో ఉన్న ఐ.ఎం.ఏ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. నిరుపేదలు, బడుగుబలహీన వర్గాల అట్టడుగు ప్రజానికం ఆర్థికంగా బలోపేతం కావాలని నిరంతరం తపించే వ్యక్తి బాబు జగ్జివన్‌రామ్ అని అదేబాటలో సిఎం కేసీఆర్ దళితబంధు ప్రవేశపెట్టి ఆత్మబంధువయ్యారని అన్నారు. విద్యాపరంగా నాణ్యమైన భోజనవసతితో విద్యను అందించాలని బృహత్ సంకల్పంతో గురుకులాలను ప్రారంభించి అణగారిన జీవితాలలో వెలుగులు నింపారన్నారు. అనగారిన వర్గాల పక్షాన పోరాడుతూ తనదైన ముద్ర కనిపించేలా కృషిచేశారన్నారు. స్టడిసర్కిల్ ఏర్పాటు కొరకు ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి కూడా రూ.10లక్షలు మంజూరు చేశారని, 2ఏకరాల స్థలకేటాయింపుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జెడ్పి చైర్మన్ ఆంగోతు బిందు మాట్లాడుతూ.. జాతిపిత మహాత్మగాందీ సమకాలికులుగా స్వాతంత్రోద్యమంలో పాల్గొని సమన్యాయం కొరకు పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. అంతకుముందు రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ బాబూ జగ్జివన్‌రామ్ జయంతి సందర్భంగా పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, గిరిజన సామాజిక చైతన్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్, ఎస్సీ సంక్షేమశాఖ అధికారి సన్యాసయ్య, ఎస్సీ కార్పోరేషన్ అధికారి బాలరాజు, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న, ఆయా సంఘాల నాయకులు సోమారపు వీరస్వామి, కొప్పుల రమేష్, భీమనాయక్, దుడ్డెల రాంమూర్తి, చాగంటి రమేష్, కొంగ్ర ఎల్లయ్య, కామ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా ఎస్పీ కార్యాలయంలో...

డాక్టర్ బాబూ జగ్జివన్‌రామ్ జయంతిని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహానీయుడు, స్వాతంత్ర్య సరమయోధుడు, గొప్ప సంఘసంస్కర్త వెనుకబడిన వర్గాల నుండి వచ్చి భారత పార్లమెంట్‌లో 40సంవత్సరాలపాటు వివిధ శాకలల్లో మంత్రిపదవులను అదిరోహించి ఉప ప్రధానిగా సేవలందించారని కొనియాడారు. ఎస్పీ వెంట ఆర్ఐలు నర్సయ్య, సురేష్, సీసీ చంద్రకాంత్, సిబ్బంది మోహన్, శ్రీనివాస్, రవి, సురేష్, యాకన్న, నీలా తదితరులు ఉన్నారు.

# ఐటిడిఏలో ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



**ఏటూర్‌నాగారం, ప్రభాతవార్త:**

స్థానిక ఐటిడీఏ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ పీవో అంకిత్ బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పీవో అంకిత్ మాట్లాడుతూ బాబు జగ్జీనవర్ రామ్ తన 31వ కేరిర్‌లోనే కార్మిక, రక్షణ, వ్యవసాయశాఖ మంత్రిగా, కేంద్ర సంక్షేమశాఖ మంత్రిగా, ఉప ప్రధాన మంత్రిగా ఆయన ఎన్నో సేవలందించారని అన్నారు. ఆయన ఒక నియోజకవర్గం నుంచే 10 సార్లు ఎన్నికై రికార్డు సాధించారని, కార్మిక మంత్రిగా పనిచేసిన సమయంలో కార్మిక వేతనాలు, కార్మిక పని గంటలు, కార్మక రిఫండ్స్ మొదలైన వాటిని అమలు చేశారని అన్నారు. ఆయన మినిస్టర్‌గా పనిచేసినప్పుడు భారత్ పాక్ యుద్ధం విజయం సాధించడంలో బాబు జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించారని, 1971లో మొదటి ప్రపంచ యుద్దంలో ఆయన పాల్గొనడం విశేషమని కొనియాడారు. కేంద్ర సంక్షేమశాఖ మంత్రిగా ఆయన పని చేసిన సమయంలో మారుమూల, అంతర్గత ప్రాంతాలలో రైల్వే లైన్లను విస్తరింపజేశారని కొనియడారు. వ్యవసాయ మంత్రిగా పనిచేసిన సమయంలో 1 వ మానవ నియమావళిని నిర్వహించారని మరియు క్రమానుగతంగా ఇతర రాష్ట్రంలో ఉత్పత్తి పెరగడం, ఇతర రాష్ట్రాలపై ఆధారపడటం తగ్గిందన్నారు. కేంద్ర టెలికాం మంత్రిగా పని చేసిన సమయంలో నెట్ వర్క్ మరియు టెలిగ్రాం లైన్ ఏర్పాటుకు ఆయన సహకారం ఎంతో ప్రసంశింపబడిందన్నారు. ఐటిడిఏ అనేక మాడ్యూల్స్ రగాలతో పని చేస్తూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌ను స్ఫూర్తిగా తీసుకొని ఎస్సీ,ఎస్టీ వర్గాల ప్రయోజనాల కోసం మాడ్యులైజ్ తరగతుల నిజమైన ఛాంపియన్‌గా కష్టపడి పనిచేయాలని పీఓ సూచించారు. బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి నివాళులు అర్పించిన వారిలో ఏపిఓ జె.వసంతరావు, డిడి టిడబ్ల్యూ వై.పోచం, ఏఓ టివిఆర్.దామోదర్‌స్వామి, పిహెచ్‌వో బివి. రమణ, పిహెచ్‌వో జెవిఎస్‌డి భారతి, ఇఇ హేమలత, ఏపీవో ఆర్.సంతోష్, మేనేజర్ శ్రీనివాస్, డివైఎస్ఓ లాల, ఏసిఎంవో కె.రవీంధర్, పిఇఎస్ఏ కో ఆర్డినేటర్, ఇతర సిబ్బంది ఉన్నారు.

# ప్రజాధనాన్ని దోచుకుతింటున్న కేసిఆర్ కుటుంబం



**నర్సంపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

తెలంగాణ సెంటిమెంట్‌తో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసిఆర్ కుటుంబం లక్షల కోట్ల రూపాయలను దోచుకుతింటూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నారని బిజెపి రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ధ్వజమెత్తారు. బుదవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమం పేరుతో సెంటిమెంట్‌ను ఆసరా చేసుకొని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసిఆర్ కుటుంబంలోని ఐదుగురు సభ్యులు రాష్ట్రాన్ని తమ గుప్పిట్లో పెట్టుకొని ఎవరికి అందినంత వారు దోచుకొని కోట్లకు పడుగలెత్తారని అన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్రంలోని పనులన్ని ఆంధ్రా కాంట్రాక్టర్లకు దోచిపెట్టి రూపాయలు లక్షల కమీషన్లు తీసుకున్నాడని కాళేశ్వరం ప్రాజెక్టును ఏటిఎంగా వాడుకొని లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోపిడి చేసి నేడు దేశంలోనే తర్డ్ ఫ్రంట్ చేసి తనకు నాయకత్వ పగ్గాలు అప్పచెప్పితే 543మంది ఎంపిలు గెలవడం కోసం ఖర్చు పెడుతానని చెప్పడాన్ని బట్టి చూస్తే కేసిఆర్ వద్ద ఎంత డబ్బు ఉందో అర్థం అవుతుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలు చందాలు ఇస్తే పార్టీని నడిపి ఉద్యమం చేసి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని దోచుకుతింటున్నాడన్నారు. కేసిఆర్ తనయుడు కేటీఆర్ సైతం అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నాడని హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో జరుగుతున్న రియల్‌ఎస్టేట్ వ్యాపారంలో భాగస్వామిగా ఉంటూ వేల కోట్లు కూడబెట్టారన్నారు. అనేక కంపెనీలు బినామీ పేర్లతో నడుపుతూ అక్రమ సంపాదనతో దోచుకుంటున్నాడన్నారు. లిక్కర్ స్కామ్‌లో కేసిఆర్ కూతురు వందల కోట్ల రూపాయలకు అవినీతికి పాల్పడి ఈడీ విచారణను ఎదుర్కోవడం దేశ ప్రజలందరు గమణిస్తున్నారన్నారు. ప్రతి ఎన్నికల ముందు కేసిఆర్ రాష్ట్ర ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఏదో ఒక కారణాన్ని ముందుకు లేవనెత్తి బిజెపిపై బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇటీవల కాలంలో రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు జరగని టిఎస్పిఎస్సీ పేపర్ లీక్ కారణంగా లక్షల మంది నిరుద్యోగ విద్యార్థుల జీవితాలు నాశనం అయ్యాయని దీనంతటికి ప్రధాన కారణం కేసిఆర్ కుటుంబ సభ్యులే అని అన్నారు. ప్రజల ఆలోచనను తప్పుదోవ పట్టించే విధంగా కార్యక్రమాలను చేపడుతూ ఏదో ఒక సంఘటనను తెరపైకి తెచ్చి బిజెపి పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మునుగోడు, దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల్లో బిజెపిని బదనం చేసే కార్యక్రమాలు చేపట్టినప్పటికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. తాజాగా పదో తరగతి పేపర్ లీక్ విషయంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్‌ని దోషిగా చేసి అకారణంగా అరెస్టు చేసి బిజెపి పార్టీపై కక్ష్య సాధింపు చర్యలు చేపట్టడం హేయమైన చర్య అన్నారు. రాష్ట్రంలో అప్రజాస్వామిక విధానాలు కొనసాగుతున్నాయని ఒకప్పుడు కనీస అవసరాలు తీర్చుకునేందుకు కేసిఆర్ కుటుంబం వేల కోట్ల రూపాయలు ఎలా సంపాదించారో ప్రజలందరు చూస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో కేసిఆర్ పాలనకు తగిన బుద్ధిచెప్పే రోజులు ఆసన్నమయ్యాయన్నారు. ప్రజలు, ప్రజాస్వామ్య వ్యాదులు రాష్ట్రంలో కేసిఆర్ కుటిల రాజకీయ విధానాలను గమణించాలని ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజలందరు ఏకం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశంలో రాష్ట్రంలో ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని బిజెపి పాలనను కోరుకుంటున్నారని అన్నారు. ప్రజలు బిజెపి పార్టీని ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముఖ్యమంత్రి కేసిఆర్ బండి సంజయ్‌ని బేషరతుగా విడుదల చేసి రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నియోజకవకర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నర్సింహరాములు, బిజెపి మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ సంతోష్‌నాయక్, పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి తదితర నాయకులు పాల్గొన్నారు.

# దళితుల అభ్యున్నతికి కృషిచేసిన జగ్జీవన్‌రామ్

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**పాలకుర్తి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**

భారత మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ దళితుల అభ్యున్నతికోసం కృషి చేశారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా పాలకుర్తిలోని క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశంలో బీఆర్ అంబేద్కర్ తరువాత దళితవర్గాలకు అత్యంత వెనుకబడిన సామాజిక వర్గం నుంచి వచ్చిన స్వాతంత్ర సమరయోధుడు సంఘ సంస్కర్త అని కొనియాడారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ అరెస్టు పిరికి పంద చర్య

## మండల బిజెపి అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి



**కమలాపూర్ ప్రభాతవార్త ఎప్రిల్ 5:**

బాజాపా రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అరెస్టు పిరికి పంద చర్య అని కమలాపూర్ మండల బిజెపి అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి అన్నారు. బుధవారం హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలో పదవ తరగతి హిందీ పేపర్ లీకేజికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కి సంబందం ఉందని అరెస్టు చేయడంపై మండల బిజెపి శ్రేణుల ఆద్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ధిష్టి బొమ్మ దగ్దం చేసి రాస్తాకో నిర్వహించారు. ఈ సంధర్గంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ అధికారులకు అన్నీ తెలిసీ అక్రమంగా కేసులు రాష్ట్ర ప్రభత్వం వత్తిడితోనే కేసులు పెడుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు యువకులు మేధావులు కవులు కళకారులు పాత్రికేయులు సబ్బండ వర్గాలు ఏకమై తెలంగాణ రాష్ట్ర ప్రభుతవ్వం పై తిరుగుబాటు జెండా ఎగర వేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజానికం బిజెపిని కోరుకుంటున్నారని అది జీర్ణించుకోలేక పోలీసులను పావులుగా వాడుకుని అరిచి వేతకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారప్రతినిధి తుమ్మ శోభన్‌బాబు, సింగిల్ విండో డైరెక్టర్ పల్లె వెంకట్‌రెడ్డి, మండల ప్రదాన కార్యదర్శి భూపతి ప్రవీణ్, ఉపాధ్యాక్షులు బండి సంపత్, టౌన్ అధ్యక్షులు నాసాని రాజు, మండల నాయకులు అర్వపల్లి సామ్రాజ్యం, మాట్ల కళ్యాణ్, పాక కుమారస్వామి, బండి సురేష్, బూర కుమారస్వామి, పసునూటి రాణా ప్రతాప్, కొలిపాక రాజేశ్, నరిగె ఓదెలు, సతీష్, తూర్పాటి భాస్కర్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

### అభివృద్ధిని చూసి ఓర్వలేకే చిల్లర మాటలు.. తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

వరంగల్ మహానగరం శివనగర్‌లోని సాయి కన్వేనర్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోదిడిగా, సంఘ సంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో భాగంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించిన ఎమ్మెల్యేలు నన్నపునేని నరేందర్, ఆరూరి రమేష్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, డివిజన్ల కార్పొరేటర్లు, అనంతరం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 22వ డివిజన్ కొత్తవాడలో గోపాలస్వామి గుడి తోట మైదానంలో ప్రజల సౌకర్యార్థం ఓపెన్ జిమ్‌కు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 75 ఏండ్ల స్వాతంత్ర్య భారతదేశంలో 65 ఏండ్లు ఇతర పార్టీలు పరిపాలిస్తే కేవలం 8 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలించిందని గత 65 ఏండ్లలో సాధించలేని ప్రగతిని ఎనిమిదేండ్లలో కేసిఆర్ నాయకత్వంలో మేమంతా సాధించామని వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని పరిపాలించిన గత పాలకులు వారి ఎదుగుదలకు ప్రజలను పావులుగా వాడుకున్నారే తప్ప అభివృద్ధి చేయలేదని అజాంజాహి మిల్ స్థలాన్ని సైతం అమ్ముకున్నారు. తోళ్ల ఫ్యాక్టరీలు అంతరించి పోతుంటే చూస్తూ చోద్యం చూసారు. కానీ పట్టించుకోలేదని తాను ఎమ్మెల్యే అయ్యాక రెండు సంవత్సరాల కరోనాలో గడిచిపోయిన మిగిలిన కాలంలో నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. కరోనా కష్టకాలంలో సైతం ప్రాణాలకు తెగించి ప్రజలకు వైద్య సేవలతో పాటు సుమారు 25వేల మందికి నెల రేషన్ సరుకులు అందించామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అప్పటి ఆపత్కాల పరిస్థితుల్లో ఇప్పుడు కనిపించే నాయకులు ఎక్కడ పోయారని ఎమ్మెల్యే సూటిగా ప్రశ్నించారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్నామని అభివృద్ధిలో భాగంగా జిల్లా కేంద్రం ఏర్పాటు చేసుకున్నామని, కలెక్టర్ నిర్మించుకోబోతున్నాం 75 కోట్లతో నూతన బస్ స్టేషన్ 11 వందల కోట్లతో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, కూరగాయల మార్కెట్, పండ మార్కెట్, మాంసాహారం కోసం ప్రత్యేక మార్కెట్లు ఏర్పాటు చేసుకుంటున్నామని వాడ వాడన సీసీ రోడ్డు పూర్తి చేసుకొని అద్భుతంగా మార్చామని నాయకులు అని చెప్పుకునే కొందరి బతుకులు గొప్పగా మారితే సరిపోతుందా ప్రజల బాగోగులు చూడాల్సిన వాళ్లు ప్రజలను మరిచి పామ్ హౌస్, పొట్రీలలో పడకుంటే ప్రజల సేవలో బిఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యేగా తాను అందుబాటులో ఉండి అభివృద్ధిని చేసుకున్నామన్నారు. గతంలో కొత్తవాడ తోట మైదానాన్ని అమ్ముతున్నారని, లీసుకు ఇస్తున్నారని ప్రజల్లో అపోహలు సృష్టించి, ప్రజలను గందరగోళం, చేసి కొందరు పబ్బం గడిపారు. ఈ ప్రాంత బిడ్డగా మాట ఇస్తున్నా నగరాన్ని పూర్తిగా అభివృద్ధి చేసి మీకు తోడుగా ఉంటానని తనపై నిరాదరణ ఆరోపణలు చేసే మూర్ఖులకు సవాల్ విసురుతూ దమ్ముంటే ఆరోపణలకు రుజులువులు చూపించి నిరూపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ సవాల్ విసిరారు. తోట మైదానాన్ని గొప్పగా అభజవృద్ధి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానికులు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, బాలిన సురేష్, సురేష్ జోషి, కావటి కవిత, చింతాకుల అనిల్, భోగి సువర్ణ, సురేష్, ముష్కలమల్ల అరుణ, సుధాకర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం రాజ్‌కిషోర్, చింతాకుల సునీల్, గోరంట్ల మనోహర్, ఇంచార్జి విజయ్‌భాస్కర్‌రెడ్డి, కార్పొరేటర్టలో ఆడెపు శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు కంచర్ల శివ, బొల్లు సతీష్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## బీజేపి ఆధ్వర్యంలో తెలంగాణ దిష్టి బొమ్మ దగ్ధం



నడికూడ,ప్రభాతవార్త:

హన్మకొండ జిల్లా నడికూడ మండల కేంద్రంలో బీజేపి ఆద్వర్య ంలో తెలంగాణ దిష్టి బొమ్మ దగ్ధ ం చేశారు. బిజెపి రాష్ట్ర అద్యక్షుడు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ అక్రమ అరెస్టుకు నిరసనగా మండల కేంద్రంలో మండల అద్యక్షుడు గోగుల రాజిరెడ్డి ఆద్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు పాల్గొన్నారు.

# సుఖీభవ సేవాసమితి వారి ఆధ్వర్యంలో మహా అన్నదానం

### పాల్గొన్న సమితి అధ్యక్షులు, ఎమ్మెల్యే, కార్పొరేటర్

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

వరంగల్ మహానగరంలోని సుఖీభవ సేవాసమితి వారి ఆధ్వర్యంలో పౌర్ణమి రోజున ప్రతి నెల మహాఅన్నదాన కార్యక్రమాన్ని సమితి అధ్యక్షులు గందె నవీన్‌కుమార్ బృందంచే నిర్వహిస్తున్నానని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం, ముందు ఉన్నటువంటి వంతెన క్రింద ఏర్పాటు చేసిన మహాఅన్నదాన కార్యక్రమాన్ని వరంగల్ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు నన్నపునేని నరేందర్‌తో కలిసి సమితి అధ్యక్షులు గందె నవీన్‌కుమార్‌గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలలో కన్న అన్నదానం ఎంతో గొప్పదని ఆకలి అన్నవారికి భోజనాన్ని అందించడం ద్వారా పుణ్యం లభిస్తుందని ముక్కోటి దేవతలకు ప్రీతికరమైన ఈ పౌర్ణమి రోజున, ఎంతో నిరుపేదల కడుపు నిండం అనేది చాలా తృప్తికరంగా ఉన్నదని సమితి అధ్యక్షులు అన్నారు.

ఇలాంటి సమితికి నేను గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకోవడం ఆనందంగా ఉందని ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి సభ్యునికి పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్, 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్‌కుమార్, ట్రాఫిక్ సిఐ బాబులాల్, వేద పండితులు కాళేశ్వర సుమన్‌శర్మ, తాటికొండ రాము, దయాసాగర్, రామలింగేశ్వరస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు, తనుగుళ రత్నాకర్, కాసం పున్నం, నాగరాజు, నందకిషోర్, చిట్టమల్ల సురేష్, గిరిధర్, వదినపెల్లి సాయి, చకిలం సలీఫ్, గుండా, అనిల్, సునీల్, చిట్టిమళ్ల నాగరాజు, పులుమంటి శ్రీను, తదితరులు పాల్గొని 1000 మందికి అన్నదానం చేశారు.

# పరీక్షా పేపర్ల లీకేజీలో ప్రధాన సూత్రదారి బండి సంజయ్

### రాజకీయ లబ్ధికోసం బీజేపి కపటనాటకాలు

### రాష్ట్రంలో మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

### బీఆర్ఎస్ పార్టీ నడికూడ మండల అద్యక్షుడు చంద్రమౌళి

నడికూడ,ప్రభాతవార్త:



పదవ తరగతి పరీక్షా పేపర్ల లీకేజీలో ప్రధాన సూత్రదారి బండి సంజయ్ అని బీఆర్ఎస్ నడికూడ మండల అద్యక్షుడు దుర్శెట్టి చంద్రమౌళి ఆరోపించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పక్కా ప్రణాళికతోనే పదవ తరగతి హిందీ పేపర్ లీక్ చేశారని దానికి పక్కా ఆధారాలున్నాయని పోలీసులు కూడా నిగ్గు తెల్చారని తెలిపారు. విద్యార్థుల జీవితాలతో బీజేపి ఆటలాడుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బదనామ్ చేసేందుకు, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి అటు మోడి, అమిషాలు, ఇటు బండి సంజయ్ కుట్రలు పన్నుతున్నారని అన్నారు. కేవలం కక్షతోనే బీఆర్ఎస్ నాయకులపై ఇడి కేసులు పెడుతున్నారని ఎమ్మెల్సీ కవితది ఒక ఉదాహరణ అన్నారు. తాటాకు చప్పుళ్ళకు బీఆర్ఎస్ భయపడదని బీజేపి నాయకుల కుట్రలను బీఆర్ఎస్ ఎదుర్కొంటుందని ఎవరెన్ని కుట్రలు పన్నినా మళ్ళీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు.

# అరెస్టులతో కాషాయ దళాన్ని ఆపలేరు

### లీకేజీలను ప్రభుత్వం ప్రతిపక్షాలపై రుద్దుతోంది

### దొంగే దొంగ అన్న చందంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది

### రాష్ట్ర పోలీసు యంత్రాంగం సంయమనం పాటించాలి

### ప్రభుత్వంపై కదం తొక్కిన వరంగల్ జిల్లా బిజెపి శ్రేణులు

వరంగల్ ప్రభాతవార్త ఎప్రిల్ 5:

రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రభుత్వ అధికారుల నిద్ర మత్తుతనంతో తెలంగాణ విధ్యార్థి లోకం నాశనం అవుతుందని బిజెపి ఆద్వర్యంలో న్యాయపోరాటాలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో అక్రమ అరెస్టులతో అణిచి వేయాలని చూస్తుందని అన్నారు. బుధవారం హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలో పదవ తరగతి హిందీ పేపర్ లీకేజికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కి సంబంధం ఉందని అరెస్టు చేయడంపై వరంగల్ జిల్లా బిజెపి శ్రేణుల ఆద్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ధిష్టి బొమ్మ దగ్ధం చేసి రాస్తాకో నిర్వహించారు. అనంతరం ధర్నాలో పాల్గొన్న బిజెపి నాయకులను కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పేపర్ లీకేజీకి కారణమైన భాధ్యులను సస్పెండ్ చేయాలి కాని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ని భాధ్యున్ని చేసి అరెస్టు చేయడం కక్షసాధింపు చర్యలో భాగమేనని అన్నారు. అందులో బాగంగా వృత్తిరీత్య వార్తలు సేరించి ప్రచారం చేసిన పాత్రికేయులను అరెస్టు చేసి భయ బ్రాంతులకు గురి చేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమే అన్నారు. పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అయిన రెండు రోజుల్లో రెండు పరీక్షా పత్రాలు లీకు అయ్యాయని నిందితులను వదిలి నిరసన తెలిపిని బిజెపి నాయకులపై అక్రమ కేసులు బనాయించడం ప్రభుత్వం పిరికి పంద చర్యలో బాగం అన్నారు. పోలీస్ అధికారులకు అన్నీ తెలిసీ అక్రమంగా కేసులు రాష్ట్ర ప్రభత్వం వత్తిడితోనే కేసులు పెడుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ కేసులకు బెదిరంపులకు కాషాయ ధళం భయపడదని అనిచి వేసిన కొద్దీ రెట్టింపు వేగంతో దూసుకు వస్తారని హెచ్చరించారు. ప్రజలకు ప్రభుత్వాలకు వారదులుగా వ్యవహరిస్తున్న జర్నలిస్టును సైతం బెదిరింపులకు పాల్పడుతూ అక్రమ కేసులు పెట్టడం ప్రజా స్వామ్యానికి గొడ్డలి పెట్టని అన్నారు. తెలంగాణ ప్రజలు యువకులు మేధావులు కవులు కళకారులు పాత్రికేయులు సబ్బండ వర్గాలు ఏకమై తెలంగాణ రాష్ట్ర ప్రభుతవ్వం పై తిరుగుబాటు జెండా ఎగర వేయాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు కాకపోతే ఇంరెప్పుడు తిరుగుబాటు చేస్తారో అలోచించాలని రేపటికల్లా మీపై కూడా అనిచివేతకు పాల్పడుతారని అన్నారు. బిజెపిపై ఎంత అణిచివేతకు పాల్పడితే అంతకంటే రెట్టింపు వేగంతో దూసుకు వస్తుందని రాష్ట్ర ప్రజానికం బిజెపిని కోరుకుంటున్నారని అది జీర్ణించుకోలేక పోలీసులను పావులుగా వాడుకుని అరిచి వేతకు పాల్పడుతున్నారని అన్నారు. అధికారం శాశ్వతం కాదని ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ అధికారులు గుర్తించుకోవాలని రానున్నది బిజెపి ప్రభుత్వమేనని హెచ్చరంచారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వన్నాల శ్రీరాములు, కుసుమ సతీష్ బాబు, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కనుకుంట్ల రంజిత్, ఎరుకల రఘునా రెడ్డి, సముద్రాల పరమేశ్వర్, భైరి శ్యాం సుందర్, బాకం హరిశంకర్, ఆడెపు వెంకటేశ్వర్లు, మాదాసు రాజు, మార్టిన్ లూథర్, అపురూప రజినీస్, పిట్టల కిరణ్, ముంద్రాతి వెంకటేశ్వర్లు, మాచర్ల దీన్‌దయాల్, కోమాకుల నాగరాజు, ధీనదయాల్, ఒంటెల ప్రసాద్, వంగ సంపత్, తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బాబు జగ్జీవన్‌రావ్ జయంతి వేడుకలు

### పాల్గొన్న నగర మేయర్ గుండు సుధారాణి

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

డాక్టర్ బాబు జగ్జీవన్‌రావ్ 116వ జయంతిని పురస్కరించుకొని బల్దియా పరిధిలోని 29వ డివిజన్ రామన్నపేటలో బాబు జగ్జీవన్‌రావు కమిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్‌రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించిన మేయర్ గుండు సుధారాణి, అనంతరం కేక్ కట్ చేసి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల సదాంత్, 29వ డివిజన్ అధ్యక్షులు కల్పల, సూపర్ బజార్ వైస్ చైర్మన్ ఎండి. షఫీ, తాళ్లపెల్లి రమేష్, రాచర్ల రాము, తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త

# ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాలు



జనగామ టౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : జనగామ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్‌లో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్‌పర్సన్ పోకలజమున వివిధ కులసంఘాల నాయకులతో కలిసి జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి హాజరై మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ గొప్ప మహానుభావులు అని, వారి ఖ్యాతి ప్రపంచ దేశాలుగుర్తించాయని, వారిని ఈరోజు స్మరించుకోవడం గొప్ప విషయం అన్నారు. బాబు జగ్జీవన్‌రామ్, బీఆర్.అంబేద్కర్, జ్యోతిరావుపూలే మహనీయుల ఆశయ సాధనకు అందరు కృషిచేయాలని వారి మార్గంలో పయనించాలని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ డా.బాబుజగ్జీవన్ రామ్ ఆశయాలను అందరు కొనసాగంచాలని, భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో ఎందరో మహానుభావులు కృషి ఫలితంగా స్వాతంత్రం వచ్చిందని, అందులో గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్‌రామ్ అని, ఆయన స్వతంత్ర ఉద్యమంతోపాటు సమాజంలో సంస్కరణల కోసం పాటుపడ్డాడని కొనియాడారు. జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్, బీఆర్.అంబేద్కర్ మహనీయుల ఆశయాల సాధనకు అందరు కృషి చేయాలని వారి మార్గంలో ప్రయాణించాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో మధు మోహన్ తదితరులు పాల్గొని మాట్లాడారు. అనంతరం జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల కేక్ కట్‌చేసి కార్యక్రమానికి వచ్చిన వారికి భోజనాలు స్వయంగా వడ్డించి వారితో భోజనం చేశారు. కార్యక్రమంలో ఉత్సవల కన్వీనర్ మల్లిగారి మధు, సాంఘిక సంక్షేమ శాఖ ఈడీ కొర్నలియస్, తిప్పారపు విజయ్, దీప్తిరమేష్, బొట్ల శేఖర్, ప్రతాప్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

**-కొడకండ్లలో..:** మండలకేంద్రంలోని మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో పట్టణకాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మసురం రవీందర్ ఆధ్వర్యంలో బుదవారం డా.బాబుజగ్జీవన్‌రామ్ 116వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నూనెముంతల సోమనరస్సయ్య, వలబోజు రమేస్, ధర్మారపు భిక్షపతి, వీరదాసు శ్రీనివాస్, దేశగాని సోమయ్య పాల్గొన్నారు.

**- రఘునాథపల్లిలో..:** డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ దళితుల అభ్యున్నతికి చేసిన కృషి మరువలేనిదని వెల్ది గ్రామ సర్పంచ్ కొయ్యడ మల్లేశ్ అన్నారు. బుధవారం జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా మండలంలోని వెల్దిగ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులిర్పంచారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయిబాబా, ఏఎన్ఎం అండమ్మ, కల్పన, ఆశవర్కర్ రాజమణి, శ్రీనివాస్, రాజు,యాకస్వామి, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సమతావాది బాబు జగ్జీవన్‌రామ్



స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : డాక్టర్ అంబేద్కర్, బాబుజగ్జీవన్‌రామ్ ఇద్దరు దళిత సమాజానికి రెండు కళ్ల లాంటివారని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతిని పురస్కరించుకుని స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందుగల బాబుజగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే రాజయ్యపాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అతిచిన్న వయసులో ఎమ్మెల్యేగా ఎన్నికై రికార్డు సృష్టించిన స్వాతంత్ర్య సమరయోధుడు జగ్జీవన్‌రామ్ అన్నారు. ఆనాడు రక్షణశాఖ మంత్రిగా ఉన్నప్పుడు భారత్ పాకిస్తాన్ యుద్ధంలో భారత్‌సేనలను ముందు వరుసలో నిలబెట్టి పాకిస్తాన్ సేనాలను భరత్‌కు లొంగిపోయేలా చేసిన ధీరుడన్నారు. దళిత జాతి విముక్తికోసం అంటరాని తనాన్ని రూపుమాపడానికి ఎంతో కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. కార్యక్రమంలో ఏసీపీ రఘుచందర్, సర్పంచ్ సురేష్‌కుమార్, ఎంపీటీసీలు సింగపురం దయాకర్, గన్ను నర్సింహులు, గరం రాజు, గుండె మల్లేశ్, మాతంగి దేవయ్య పాల్గొన్నారు.

**-తాటికొండలో.:** మండలంలోని తాటికొండ గ్రామంలో సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జగ్జీవన్‌రామ్ దళితులకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జగ్జీవన్‌రామ్ కమిటీ అధ్యక్షుడు మారపాక నాగరాజు, ఉపసర్పంచ్ మారపాక రాములు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

**-కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో..:** డివిజన్‌కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు జుకు కుంట్ల శిరీష్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ డా.చేపూరి చిరంజీవి ముఖ్య అతిథిగా పాల్గొని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్‌నాయకులు చింతకుంట్ల నర్సింహారెడ్డి, ఎస్సీసెల్ అధ్యక్షుడు నలిమెల ఏలియా, జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, సింగపురం నాగయ్య, యూత్‌కాంగ్రెస్ ఐలపాక శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్, చేపూరి రాజశేఖర్ పాల్గొన్నారు. అలాగే మండలం లోని పాముసూరు గ్రామంలో బాబుజగ్జీవన్‌రామ్ అభివృద్ధి సేవా సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు కలకోల యాదగిరిబాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోతి రేణుకరాములు, ఎంపీటీసీ ఇనుగాల రజిత రాజిరెడ్డి, బీజేపీ వరంగల్‌పార్లమెంటరీ కోకన్వీనర్ ఇనుగాల యుగేంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు



జఫర్‌గడ్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్‌ని అరెస్టు చేయడంతో ముందస్తుగా జఫర్‌గడ్ మండల బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. మండల పోలీస్‌స్టేషన్‌కు బండిసంజయ్‌ని తీసుకవస్తున్నారన్న సమాచారం రావడంతో మండలకేంద్రానికి వివిధ గ్రామాల నుంచి బీజేపీ నాయకులు చేరుకున్నారు. కాగా బండిసంజయ్‌ని పాలకుర్తినుంచి వర్ధన్నపేటకు తరలించి జఫర్‌గడ్ మీదుగా వరంగల్‌కు తీసుకెళ్లడంతో పోలీస స్టేషన్‌కురాకపోవడంతో బీజేపీ నాయకులు వెనుతిరిగిపోయారు. అంతకుముందే మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకులు ఎదులపురం మదన్‌మోహన్, సింగారపు రమేష్, వలీపాషా, పవన్, శ్రవణ్‌లను పోలీసులు అరెస్టు చేసి పూచీకత్తుపై విడుదల చేశారు.

## బీజేపీజిల్లా అధ్యక్షుడు దశమంత్‌రెడ్డి అరెస్ట్



స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్‌ని పోలీసులు అరెస్టు చేసి ఆయనను పాలకుర్తి మీదుగా జఫర్‌గడ్ మండలం తరలిస్తున్నారని సమాచారంతో ఆయనను కలవడానికి వెళ్లుతున్న జనగామ జిల్లా బీజేపీ అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డిని స్టేషన్‌ఘన్‌పూర్ సీఐ రాఘేవందర్ ఆధ్వర్యంలో పోలీసులు స్టేషన్‌ఘన్‌పూర్ -శివునిపల్లి ప్లై ఓవర్ బ్రిడ్జిపై బుధవారం అడ్డుకున్నారు. దీంతో అక్కడే వారుబైఠాయించి నిరసన తెలిపారు. దశమంత్‌రెడ్డిని అడ్డుకున్నారన్న సమాచారంతో బీజేపీ రాష్ట్రనాయకులు బొజ్జపల్లి సుభాష్ పెద్దఎత్తున బీజేపీ నాయకులతో తరలివచ్చి ఆందోళనకు దిగారు. పోలీసులు దశమంత్‌రెడ్డిని అరెస్టు చేసే క్రమంలో నాయకులు, పోలీసులకు మధ్యతోపులాట జరిగింది ఈ క్రమంలో పోలీసులు దశమంత్‌రెడ్డిని ఈడ్చుకెళ్లి పోలీసువాహనంలో పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా దశమంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ నియంత పాలన కొనసాగుతుందన్నారు. తప్పును ప్రశ్నించే బీజేపీ నాయకులను అక్రమ అరెస్టు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రజలు కేసీఆర్ కుటుంబానికి తగిన గుణపాఠం నేర్పడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్, ఇనుగాల కార్తిక్‌రెడ్డి, రడపాక ప్రదీప్,వంగ వేణు, కొలిపాక శరత్‌కుమార్, బాస్కుల ఆరోగ్యం, ఉపేందర్ పాల్గొన్నారు.

## వెంకట్‌రెడ్డిపై కేసునమోదు చేయాలి



జఫర్‌గడ్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : తరిగొప్పుల మండలం సోలిపురంలో గొల్లకురుమల భూమిని అధికారపార్టీజడ్పీటీసీ భర్త వెంకట్‌రెడ్డి ఆక్రమించి వారి భూమిలో ఫెన్సింగ్ నాటుతుండగా అడ్డుకున్న గొల్లకురుమలను అతని అనుచరులతో కలిసి విచక్షణ రహితంగా కొట్టిన జడ్పీటీసీ భర్తపై వెంటనే కేసునమోదు చేసి శిక్షించాలని గొల్లకాపరుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాజబీరయ్యడిమాండ్ చేశారు. దాడిని నిరసిస్తూ జిల్లా కమిటీ పిలుపు మేరకు జఫర్‌గడ్ మండలకేంద్రంలో మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కత్తుల రాజు, జిల్లా కమిటీ సభ్యులు బెల్లి అజయ్, మండల కార్యదర్శి గొలుసుల కుమారస్వామి, , నక్కమల్లేశ్, వడిమొగిలి, భూములు, కుమారస్వామి పాల్గొన్నారు.

## బండిసంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : పదవ తరగతి పేపర్‌లీకేజీల వెనుక బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్ హస్తం ఉందని బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ ఇన్‌చార్జి లకావత్‌చిరంజీవి ఆరోపించారు. ఈసందర్భంగా బుధవారం డివిజన్‌కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల ప్రతిభను దెబ్బతీసే విధంగా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో శివునిపల్లి ఎంపీటీసీ గుర్రం రాజు, బొంకూరి మహేష్, మారపల్లి ప్రసాద్, గుండెమల్లేశ్, అశోక్, నరసింహ, గుండె అనిల్,గాదెరాజు, చిట్టిబాబు, గోవింద్‌అశోక్, ప్రభాకర్ పాల్గొన్నారు.

# చదువురాని బండిసంజయ్ ప్రశ్నపత్రాల లీకేజీకి కుట్రపన్నుతున్నాడు

**-ఎమ్మెల్యే రాజయ్య**

**రఘునాథపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**

సీఎం కేసీఆర్ విద్యాప్రమాణాలు పెంచుతూ ముందుకు పోతుంటే ప్రభుత్వానికి వచ్చిన ఆదరణ చూసి ఓర్చుకోలేక బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రశ్నపత్రాల లీకేజీకి తెరలేపి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకరావడానికి కుట్ర పన్నుతున్న బండిసంజయ్ ఖబడ్దార్ అంటూ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య హెచ్చరించారు. బుధవారం రఘునాథపల్లి మండలంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్ అధ్యక్షతన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చదువు విలువ తెలియని బండిసంజయ్ ప్రశ్నపత్రాల లీకేజీలతో సూత్రధారిగా ఉంటూ విద్యార్థుల భవిష్యత్‌ను కాలరాస్తున్నారని అన్నారు. టీఎస్‌పీఎస్‌సీలో రాజశేఖర్‌రెడ్డి, పదవ తరగతి పేపర్‌లీకేజీలో ప్రశాంత్ ఇలా వారి అనుచరులతో పేపర్ లీకేజీ చేసి యువకులు, విద్యార్థుల బతుకులు బుగ్గిపాలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా బండిసంజయ్ తన పద్దతులు మార్చుకోవాలని లేకుంటే తెలంగాణ ప్రజలు తరిమికొడతారన్నారు. సమావేశంలో మార్కెట్ వైస్‌చైర్మన్ విజయ్. డైరెక్టర్ శివరాత్రి రాజు, ఎం.రాజు, మాజీ వైస్‌చైర్మన్ నామాల బుచ్చయ్య, చీమలపాటి రవీందర్, ఎంపీటీసీ కేమిడి రమ్యరాజు, దొనికెల రమాదేవి, నాయకులు పాల్గొన్నారు.



## పాలకుర్తి వార్త

## బండిసంజయ్ అరెస్టుకు నిరసనగా ధర్నా, రాస్తారోకో

**-కెసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం**



**దేవరుప్పుల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**

అర్ధరాత్రి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అక్రమ అరెస్టు నిరసిస్తూ దేవరుప్పుల మండలకేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు బాగాల నవీన్‌రెడ్డి, నాయకుల ఆధ్వర్యంలో ధర్నాచేసీ కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో లేగ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ దోపిడి దొంగలా నియంతలా మాదిరి అర్ధరాత్రి బండిసంజయ్‌ను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని, రాష్ట్రంలోప రీక్షపేపర్ల లీకులతో లక్షలమంది నిరుద్యోగులు, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు.తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సంజయ్‌కుమార్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. నియంతృత్వ పోకడలతో విర్రవీగుతున్న కేసీఆర్‌ను వారి కుటుంబ సభ్యులను ప్రజలు గద్దెదింపే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్, బీజెవైఎం మండల అధ్యక్షుడు మడికొండ కరుణాకర్, మొలుగూరి ఉదయ్, గణేష్,ఇల్లందు భాస్కర్, నర్సింహాచారి పాల్గొన్నారు.

## బండి సంజయ్ అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**పాలకుర్తి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్‌ని అక్రమ అరెస్టును నిరసిస్తూ బీజేపీ మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్ ఆధ్వరయంలో బుధవారం మండలకేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేవీఎల్ఎన్.రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ వ్యవహారాన్ని ప్రజలలో తప్పుదోవ పట్టించడానికి బండిసంజయ్‌ను అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. కేవలరం రాజకీయ కుట్రకోణంలో భాగమేనని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కేసీఆర్‌కు తగిన బుద్ధిచెబుతారన్నారు. కార్యక్రమంలోదొంగరి మహేందర్, మారం రవికుమార్, కడుదుల నిరంజన్‌రెడ్డి, రామారావు, దుంపల సంపత్, ఉపేందర్, పెనుగొండ సోమేశ్వర్, అజయ్,చారి పాల్గొన్నారు.

## నిరుపేద మహిళలకు సహాయం చేసిన ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**



రమణక్కపేట గ్రామం, మంగపేట మండలం, ములుగు జిల్లా కు చెందిన నిరుపేద మహిళా వేల్పుల భారతికి వారి ఆధ్వర్యంలో రూ.2వేలు నగదు, 50 కేజీల బియ్యంను సహాయంగా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం బ్లడ్ డోనర్ సయ్యద్ వహీద్, ఎండీ.ఖాజా పాషా, కునూర్ మహేష్,ర చింత సతీష్, ఎండి.గయస్, బండారి లక్కీ, ప్రశాంత్, ఖయ్యుమ్, ముస్తఫా, చెట్టుపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలు



**కొడకండ్ల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**

మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో గ్రామస్తుల కోరిక మేరకు అక్కడి ఆంజనేయస్వామి దేవాలయంలో రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కిరణ్‌రావు దంపతులు అందచేసిన వెండి తాపడాన్ని దేవాలయానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఉషాదయాకర్‌రావు దంపతుల చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పి.శోభ సంపత్‌రావు, ఎంపీటీసీ రామకోఠి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## టెక్స్టైల్ పార్కుకు రైతుల భూములు ఇవ్వమని మంత్రికి వినతి



**కొడకండ్ల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**

మండలంలోని బోడనికుంట, లక్ష్మక్కపల్లి, రామన్నగూడెం, రామవరం గ్రామాలలో బీఆర్ఎస్‌పార్టీ ఆత్మీయ సమ్మేళనంకు వచ్చిన పంచాయిరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు గ్రామ పేద రైతులకు గత ప్రభుత్వాలు ఇచ్చిన ప్రభుత్వ భూములను ఇవ్వమని, కొన్ని సంవత్సరాల నుంచి అట్టి భూమిని సాగుచేసుకుంటు బ్రతుకుతున్నామని మా పొట్ట కొట్టవద్దని మంత్రిని కలిసిన రైతులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. అనంతరం మంత్రికి వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో 30మంది రైతులు పాల్గొని వినతిపత్రం అందించిన వారిలో ఉన్నారు.

## సబ్‌స్టేషన్‌ను పర్యవేక్షించిన ఏడీఈ



**జఫర్‌గడ్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**

జఫర్‌గడ్ మండకేంద్రంలోని టౌన్‌లోని 33/11కేవీ విద్యుత్‌ఉపకేంద్రంలో సెక్షన్ కార్యాలయంలో బుధవారం ఏడీఈ ఆపరేషన్ ఘన్‌పూర్ జి.సత్యనారాయణ సందర్శించారు. ఈసందర్భంగా సబ్‌స్టేషన్‌లోని బ్యాటరీల పనితీరు విద్యుత్‌సరఫరా చేసే ఫీడర్లను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత డ్యూటీ ఆపరేటర్‌కు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. సెక్షన్ కార్యాలయంలో రీడింగ్ ఆగిపోయిన, కాలిపోయినా మీటర్లను స్వయంగా పరిశీలించి మీటర్లను స్టోర్‌కి పంపించాలని ఏఈ జఫర్‌గడ్ కె.విశ్వసాహితి ని ఆదేశించారు. సమస్య ఉన్న విద్యుత్ మీటర్లను తక్షణమే మార్పించాలని కోరారు. ఈదురుగాలులు వర్షాల్లో విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## పౌల్ట్రీ ఫామ్ పరిశీలించిన ఎమ్మెల్యే

**రఘునాథపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**

మండలంలోని గబ్బెట గ్రామంలో మంగళవారం కురిసిన అకాల వర్షానికి గబ్బెట గ్రామానికిచెందిన జెట్టజా అయిన యాకస్వామి అనే రైతుకు సంబంధించిన పౌల్ట్రీ ఫామ్ నేలమట్టం కావడంతో బుధవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య క్షేత్రస్థాయిలోపరిశీలించారు. ఈసందర్భంగా గాయపడిన కత్తుల కొమురయ్యను పరామర్శించారు. నేలమట్టమైన పౌల్ట్రీఫామ్ ఆర్థికంగా నష్టపోయిన యాకస్వామికి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు వారాల రమేష్, మార్కెట్ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, డైరెక్టర్ రాజు, నామాల బుచ్చయ్య, బిర్రు మధు, కందుకూరి రాజు పాల్గొన్నారు.



# కార్మికుల ప్రయోజనాలు కాపాడుతాం



భూపాలపల్లి, ఏప్రిల్05, ప్రభాతవార్త
బొగ్గు రంగంలో పనిచేస్తున్న కార్మికుల ప్రయోజనాలను కాపాడుతామని బిఎంఎస్ భూపాలపల్లి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ వెల్లడించారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గని వద్ద బుధవారం కార్మికులను కలసి వేజ్‌బోర్డు విషయంలో మాట్లాడారు. జేబీసీసీఐ సమావేశంలో బొగ్గు పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులకు 11వ వేజ్‌బోర్డులో 19 శాతం మినిమం గ్యారెంటీ బెనిఫిట్స్ విషయంలో అంగీకారం కుదిరిందని అన్నారు. మిగిలిన అంశాల విషయంలో ఈనెల 18న కలకత్తాలో జరిగే సమావేశంలో నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎప్రిల్ 2023 నాటికి బిఎంఎస్ వేజ్‌బోర్డు సమావేశం కోసం తీవ్రంగా ప్రయత్నించటం జరిగిందని, కోలిండియా యాజమాన్యం వేజ్‌బోర్డు అమలు విషయంలో జాప్యం చేసిందని అన్నారు. వేజ్‌బోర్డులో అలవెన్స్‌లు, ఇతర సమస్యల విషయంలో ఇంకా అంగీకారం కుదరనందున వచ్చే సమావేశంలో పరిష్కరించటకు బిఎంఎస్ గట్టిగా పట్టుబడుతుందని అన్నారు. కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈనెల 18న అలవెన్స్‌లు, ఇతర సమస్యలను సాధించటం జరుగుతుందన అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని బొగ్గు గనులలో అధికారుల నిర్లక్ష్యం వలన బొగ్గు ఉత్పత్తిలో అంతరాయం జరుగుతుందని, ఎస్‌డిఎల్ యంత్రాలకు విడిబాగాలు అందుబాటులో లేకపోవటం సకాలంలో మరమ్మత్తు చేయనందున ఉత్పత్తి లక్ష్యాల మేరకు జరగటం లేదన్నారు. పని ప్రదేశాల్లో సకాలంలో సాండ్ స్టోయింగ్ చేయనందున ఉత్పత్తి జరగటం లేదని, ఇందుకు ప్రధానంగా అధికారుల నిర్లక్ష్యం ఉందని, ఈవిషయంలో అండర్ గ్రౌండ్ గనులలో పనిచేస్తున్న అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని అప్పాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఫిట్ కార్యదర్శి ఒరం లక్ష్మణ్, అన్నం శ్రీనివాస్, కే భాస్కర్, అల్లం శ్రీనివాస్, లక్‌పతి, ఒదెలు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## మహాసభలను విజయవంతం చేయాలి

భూపాలపల్లి, ఏప్రిల్05, ప్రభాతవార్త
ఐఎన్‌టియుసి మహాసభలను విజయవంతం చేయాలని భూపాలపల్లి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య కోరారు. ఎప్రిల్ 23న గోదావరిఖని పట్టణంలోని ఆర్జీ1 కమ్యూనిటి హాల్‌లో ఉదయం 10 గంటలకు జరిగే ఐఎన్‌టియుసి మహాసభల్లో సింగరేణి కార్మికుల సమస్యల విషయంలో పలు తీర్మాణాలు చేయటం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలకు ఐఎన్‌టియుసి జాతీయ నాయకులు హాజరవుతున్నందున అధిక సంఖ్యలో బ్రాంచి నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

## బ్యాక్‌లాగ్ పేపర్‌ల పరీక్షలు రాసుకోవడానికి అనుమతి

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :
కేయూ పరిధిలోని డిగ్రీ పూర్వ విద్యార్థులు (ఇయర్‌వైజ్ స్కీం) తమ బ్యాక్‌లాగ్ పేపర్‌లను తమ కోర్సు కాలం పూర్తయినప్పటికీ బ్యాక్‌లాగ్ పేపర్‌ల పరీక్షలు రాసుకోవడానికి అనుమతిని ఇస్తున్నట్లు దీనికి సంబంధించిన ఉత్తర్వులను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి,అదనపు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య జె.మధుకర్,డాక్టర్ ఎ.నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ (నాన్ ప్రొఫెషనల్) ఇయర్ వైజ్ స్కీంలో ప్రొసెసింగ్ ఫీజు రూ.3వేలు చెల్లించి అకాడమిక్ బ్రాంచ్‌లో దీనికి సంబంధించిన అనుమతి తీసుకోవాలసి ఉంటుందని, అదేవిధంగా బ్యాక్‌లాగ్ పేపర్ ఒక్కింటికి రూ.4వేలు చొప్పున పరీక్షల నియంత్రణ అధికారికి దరఖాస్తుతో సమర్పించాలని దీనికి సంబంధించిన దరఖాస్తులు సంబంధిత రుసుముతో ఏప్రిల్25వ తేదీలోగా అప్‌లోడ్ చేయాలని రూ.50 అపరాధ రుసుముతో ఏప్రిల్ 29వ తేదీలోపు పరీక్షల నియంత్రణ అధికారికి అప్‌లోడ్ చేయాలని,గడువు దాటినతరువాత దరకాస్తులు స్వీకరించబడవు అని, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చునని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## మాణిక్య పూర్‌లో కంటి వెలుగు ప్రారంభం

భీమదేవరపల్లి ఏప్రిల్ 5 ప్రభాతవార్త:



మాణిక్య పూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ జెడ్పిటిసి వంగ రవి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని లబ్దిదారులకు కళ్లద్దాలు, మందులు అతిథులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ భాస్కర్, ఎం.పి.ఓ నాగరాజు, గ్రామ సర్పంచ్ వేల్పుల రవి, వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ మాలదారనలో నిమగ్నమౌతున్న భక్తులు

మామునూర్ ఏప్రిల్ 5 ప్రభాతవార్త:
హనుమాన్ భక్తులు దీక్షలో బాగంగా మాలదారణ ధరించి భక్తి శ్రద్దలతో పూజలు చేస్తూ హనుమాన్ దీవెనలు పొందుతున్నారు. అందులో బాగంగా బిబిఎస్‌ఆర్‌కెఎస్ సంఘానికి చెందిన కార్మికుడు చిక్కుడు రాజు వరంగల్ హనుమాన్ దేవాలయంలో పూజలు జరిపించి దేవుణి ఆశిస్సులు పొందామని గ్రామంలోని ప్రజలు సు:ఖ సంతోషాలతో సిఖభిక్షంగా ఉండాలని భగవంతున్ని కోరినట్లు తెలిపారు.

## సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం

భీమదేవరపల్లి ఏప్రిల్ 5 ప్రభాతవార్త:
మాణిక్య పూర్ గ్రామం లోని ప్రజలకు సామాజిక అంశాలపై కళాబృందం చేత అవగాహన కల్పించారు. పోలీస్ ఉన్నతాధికారులు సిపి, డి.సి.పి, ఏ.సి.పి ఆదేశాల మేరకు, సీఐ ప్రవీణ్ కుమార్ సూచన కు అనుకూలంగా వంగర ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మాణిక్య పూర్ గ్రాబ ప్రజలకు మూఢనమ్మకాలు బాల్యవివాహాలు వలన కలిగే నష్టాలు రోడ్డు ప్రమాదాలు ట్రాఫిక్ సూచనలు 100 డయల్ సిసి కెమెరాల ఆవశ్యకత గుట్కా గంజాయి వల్ల యువకుల భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని వృద్ధ తల్లిదండ్రులు చూసుకునే బాధ్యతపై సైబర్ నేరగాల మోసాలను సైబర్‌క్రైమ్ 1930 సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్సై ప్రకాష్, గ్రామ సర్పంచ్ వేల్పుల రవి, కళాబృందం ఇంచార్జ్ ఏఎస్ఐ నాగమణి, హెడ్ కానిస్టేబుల్ విలియం వెంకటేశ్వర్లు కానిస్టేబుల్ రత్తయ్య, శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజ్, చిరంజీవి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## దూరవిద్య కేంద్రం ఆవరణలో జగ్జీవన్‌రామ్ వేడుకలు

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య కేంద్రం ఆవరణలోని బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేయూ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ప్రొ.ఈసం నారాయణ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ప్రొ.ఈసం నారాయణ మాట్లాడుతూ భారత దేశ మొట్టమొదటి ఉప ప్రధాని బాబుజగ్జీవన్‌రాం దళిత వర్గాల సంక్షేమానికి చిత్తశుద్దిలో కృషి చేశారని తెలిపారు. బాబుజగ్జీవన్ రాం అడుగు జాడల్లో నడువాలని పిలుపునిచ్చారు. దూరవిద్య ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ జనరల్‌సెక్రటరీ పోలెపాక ప్రతాప్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సంగాల ఎఫ్రాంరాజ్,టెంపవరీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు డా.పొడిశెట్టి విష్ణువర్ధన్,కేయూ ఎన్‌జీవోస్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఎల్లయ్య పాల్గొన్నారు.

# ఈడీ, సిబిఐకి స్వేచ్ఛనిస్తే మోడి జైలుకే

**-ఆదానీని ముట్టుకునే దమ్ము ఈడి, సిబిఐకి ఉందా**

**- సిపిఐ పార్లమెంటరీ పక్ష నాయకులు బినోయ్ విశ్వం**

**- హనుమకొండలో సిపిఐ ప్రజాపోరు బహిరంగ సభ**

**- ఆటపాటలతో హోరెత్తిన కూడా మైదానం**

**- పాల్గొన్న సిపై జాతీయ, రాష్ట్ర నాయకులు**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
దేశంలో ఈడీ, సిబిఐలకు స్వేచ్చను ఇస్తే ప్రధానీ మోడి సహా బిజెపి నాయకులంతా జైలుకు వెళతారని సిపిఐ పార్లమెంటరీ పక్ష నాయకులు బినోయ్‌విశ్వం అన్నారు. తెలంగాణ



రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన విభజన హామీలు నెరవేర్చాలని, ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సిపిఐ చేపట్టిన ప్రజాపోరు యాత్ర ముగింపు సందర్భంగా హనుమకొండలో సిపిఐ బహిరంగ సభ జరిగింది. ప్రెస్‌క్లబ్ ఎదురుగా గల కూడా మైదానములో బుధవారం సాయంత్రం ప్రారంభం అయిన ఈ సభకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేలాది మంది సిపిఐ కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. సభకు ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ పార్లమెంటరీ పక్ష నాయకులు బినోయ్ విశ్వం మాట్లాడుతూ దేశంలో ఆర్థిక అవకతవకలకు పాల్పడిన ఆదాని సహా కార్పోరేట్ శక్తులందరికీ మోడీ అండ ఉందన్నారు. మోడి ప్రధాని అయ్యాక అంబానీ ఆస్తులు అమాంతం పెరిగాయని, అవినీతి పరులంతా బిజెపి పాలనలోనే పెరిగిపోయారని చెప్పారు. మోడీ, ఆదానీ వేర్వేరు కాదని, ఒక్కటేనని, ఈడీ, సిబిఐకి ఆధానీని ముట్టుకునే దమ్ము, ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. ఆదానీ అంశం తెరపైకి రాకుండా పార్లమెంటులో అధికారంలో ఉన్న బిజెపినే జేపిసి వేయకుండా అడ్డుకున్నదని విమర్శించారు. ప్రజల సమస్యలు పరిష్కారం కాకుండా మతం, కులం పేరుతో బిజెపి ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తున్నదని, రాముని పేరు చెబుతున్న బిజెపి నిజానికి రావణుని పాలన కొనసాగిస్తున్నదని, బిజెపి దేవుళ్ల పార్టీ కాదని, దెయ్యాల పార్టీ అని, ఆ పార్టీ నాయకులు రావణుడి వారసులని అన్నారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చి ఏడు దశాబ్దాలు దాటిన ప్రజల సమస్యలు పరిష్కారం కాలేదని, పేదలకు కూడు, నీడ కల్పించబడలేదని అన్నారు. అందుకే ప్రజల పక్షాన, పేదల పక్షాన సిపిఐ పోరాడుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కార్యదర్శులు మేకల రవి, కర్రె బిక్షపతి, జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపి సయ్యద్, అజీజ్‌పాషా, జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాదయాత్ర కన్వీనర్ తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు బి.విజయసారథి, సిహెచ్ రాజారెడ్డి, కొరిమి రాజ్‌కుమార్, తోట మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# లీకేజీ కుట్రల పాపం బీజేపీదే

**-ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్**

*మహబూబాబాద్, ఏప్రిల్05, ప్రభాతవార్త*



ఇటీవల రాష్ట్రంలో జరుగుతున్న పరీక్ష పత్రాల లికేజి కుట్రలో బీజేపి పాత్ర ఉందని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ రాజకీయ లబ్ధికోసమే నీచానికి తెగబడ్డాడని, దీనిని చూసిన ప్రజలు అసహించుకుంటున్నారని అన్నారు. స్వార్ధ రాజకీయాల కోసం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ నాయకుల పద్దతిని ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో వారే తగిన బద్ధి చెబుతారని హెచ్చరించారు. పదొవ తరగతి హింది ప్రశ్నపత్రాన్ని లీక్ చేసింది మాజీ టివి జర్నలిస్ట్ ప్రశాంత్ బండి సంజయ్‌కి అనుచరుడని మండిపడ్డారు. సిఎం కేసీఆర్‌ని నేరుగా ఎదుర్కొలేక బీజేపీ పార్టీ దొడ్డిదారిన వస్తున్నారని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం వివిధ రాష్ట్రాల్లో ఉద్దేశ్యపూర్వకంగా అల్లర్లు సృష్టిస్తున్న పార్టీ బీజేపీ అని ఇప్పుడు మరింత నీచానికి తెగబడి తెలంగాణలో మతచిచ్చు ప్రయత్నాలు ఫలించకపోవడంతో లక్షలాదిమంది తెలంగాణ బిడ్డల భవిష్యత్తుతో ఆడుకుంటుందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, జెడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు మార్నేని వెంకన్న, పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు గద్దె రవి, గోగుల రాజు, యాళ్ల మురళిధర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం

*చిన్నగూడూరు, ఏప్రిల్05, ప్రభాతవార్త*



రాష్ట్రంలో గ్రామల అభివృద్దే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని డోర్నకల్ బీఆర్ఎస్ నాయకులు డిఎస్ రవిచంద్ర అన్నారు. బుధవారం మండలంలోని జయ్యారం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపిపి వల్లూరి పద్మవెంకట్‌రెడ్డితో కలసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి జరిగినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే సంకల్పంతో సిఎం కేసీఆర్ గ్రామాలకు నిదులు సమకూర్చి అభివృద్ధిపతంలో నడిపిస్తున్నారన్నారు. డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ సహకారంతో ప్రతి గ్రామంలో దశలవారిగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటు వారి వెన్నంటు ఉంటూ ముందుకు నడిపిస్తున్నారన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ పేదల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు రెడ్యానాయక్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెవుల రాధ ముత్తయ్య, వైస్ ఎంపిపి పిల్లి వీరయ్య, కేసముద్రం మార్కెట్ డైరెక్టర్ ముదిరెడ్డి , శ్రీనివాస్‌రెడ్డి, చెన్నయ్య, చెన్నారెడ్డి, మంగప తిరావు, మేగ్యతండా గ్రామపార్టీ అధ్యక్షుడు చిరంజీవి, బాదావత్ సురేష్, దారాసింగ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం అదేగ్రామంలోని కాటమయ్య ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బోరును గౌడసంఘం సొసైటి అధ్యక్షుడు గునిగంటి వెంకన్నతో కలసి డిఎస్ రవిచంద్ర ప్రారంభించారు. వారి వెంట గౌడనాయకులు పబ్బతి పరమేష్, గునిగంటి వెంకన్న, బంటు ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# బాబూ జగ్జీవన్‌రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

*మహబూబాబాద్, నెహ్రూసెంటర్, ప్రభాతవార్త*

అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగునింపిన మహనీయుడు డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ అని అతన్ని ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. బుధవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆహారపంటల్లో అధిక దిగుబడిని సాదించి దేశంలో మిగులు ధాన్యాల నిల్వలు ఏర్పాటు చేసి పేదల ఆకలి తీర్చిన ఘనత జగ్జీవన్‌రామ్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ది సైదులు, నిమ్మల శ్రీనివాస్, లైబ్రేరియన్ సిహెచ్ రవి, జి.వీరేందర్, రుద్రారపు వీరేందర్, భూలక్ష్మి, కవిత, ప్రియాంక, వంశీ పాల్గొన్నారు.



### ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రామ్

*మహబూబాబాద్, ఏప్రిల్05, ప్రభాతవార్త*



బడుగు,బలహీన వర్గాలను చైతన్యపరిచి చట్టసబల్లో రిజర్వేషన్ ప్రతిపాదికన అవకాశాలు కల్పించడంలో డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ ముఖ్యపాత్ర పోషించాడని జిల్లా కాంగ్రెస్‌పార్టీ మహిళా అధ్యక్షురాలు నునావత్ రాధ అన్నారు. బుధవారం డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. దేశంలో ఉప ప్రధానిగా ఉన్నప్పుడు సామాజిక అసమానతలు, మతవిద్వేషాలను రూపుమాపడంలో కీలకపాత్ర పోషించాడన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వెంకట్‌నాయక్, ఓబిసి పట్టణ అధ్యక్షుడు లింగాల వీరభద్రం, నాయకులు రజినికాంత్, బానోత్ ప్రసాద్, తోట వెంకన్న, జగన్, తిప్పర్తి శ్రీధర్, తూళ్ల ప్రణయ్, చెన్నూరి విజయలక్ష్మి, వరిపెల్లి పూర్ణచందర్, మీసాల సురేష్, నీరుటి సురేష్, రాయల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

*మరిపెడ, ఏప్రిల్05, ప్రభాతవార్త*

రాష్ట్రంలోని గ్రామలు సంపూర్ణ అభివృద్ధి చెందడానికి 500జనాభా కలిగిన గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి సంపూర్ణంగా అభివృద్ధి చేస్తున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. బుధవారం 8వ వార్డు మందులకాలనీలో అంతర్గత సీసీ రోడ్డును ప్రారంభించారు. వేసవికాలంలో ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులు పడకుండా మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందిస్తున్నా మన్నారు. వర్షాకాలంలో రోడ్లపై బురదనీరు లేకుండా సీసీరోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బి.కిషన్, సుదర్శన్‌రెడ్డి, ఉప్పలయ్య, రవి, వెంకన్న పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## 3,5 సెమిష్టర్‌లో ఫలితాలలో నలంద ప్రభజనం

*మహబూబాబాద్ (నెహ్రూసెంటర్) ఏప్రిల్ 5 ప్రభాతవార్త:*



కాకతీయ యూనివర్శిటి 3,5 సెమిష్టర్ ఫలితాలలో నలంద కాలేజి విద్యార్ధులు అత్యధిక జి పి ఎ పాయింట్లతో పాటు,అత్యదిక శాతం ఉత్తీర్ణత సాదించారు. 5వ సెమిష్టర్ బి కాం విభాగంలో మల్లారపు వర్షిణి కి 8.83,ప్రొద్దుటూరు చందనకు 8.6,నంది చందన 8.19, 5వ సెమిష్టర్ బిఎస్‌సి బిజ్‌జి,బిజడ్‌సి, విభాగంలో షేక్ సోహెల్ 8.69,షేక్ సాదియా ఫిర్దోస్ 8.61,మహమ్మద్ మస్‌రత్8.46,5వ సెమిష్టర్ మ్యాస్ విభాగంలో తపెట్లప్రత్యూష8.13 దీకొండ స్వాతి8.00,5వ సెమిష్టర్ బి.ఏ, విభాగంలో బోయిన మహేశ్వర్ 7.94,అంబాల నిఖిల్ రాజ్ 7.77,భూక్య ప్రవీణ్7.58,సపావత్ మౌనిక7.58,3వ సెమిష్టర్ బిఎస్‌సి మ్యాస్ విభాగంలో మర్రిశ్రావణి8.11,గండుభరత్ 7.65,నిడు గొండ మీనాక్షి7.57,3వ సెమీష్టర్ బిఎస్‌సి బిజడ్‌జి,బిజడ్‌సి విభాగంలో మహంకాళి కావ్య8.06,కావటి శిరీష7.85,దూదికట్ల శివకుమార్7.55,3వ సెమిష్టర్ బి.కాం విభాగంలో అలువాల మౌనిక 8.19,రాచకొండ గౌరిశ్రీ8.00పిట్టల రక్షిత7.97,3వ సెమిష్టర్ బి.ఏ విభాగంలో మాదట రవళి8.31,రాపోల్ కళ్యాణి8.00,శ్రావణి7.76,లలో అత్యదిక మార్కులు సాదించిన విద్యార్థిని ,విద్యార్థులకు కళాశాల చైర్మన్ నూకలశ్రీరంగారెడ్డి, కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ,కళాశాల డైరెక్టర్ డోలి సాదన,ప్రిన్స్‌పాల్ వై కృష్ణప్రసాద్,వైస్‌ప్రిన్స్‌పాల్ కె.బి. శంకర్,జూనియర్‌కళాశాల ప్రిన్స్‌పాల్ శ్రీపాల్‌రెడ్డి,పారామెడికల్ ఇన్‌చార్జ్ కృష్టారావులు అభినందనలు తెలిపారు.

## బండి అరెస్ట్ అప్రజాస్వామికం

*కురవి, ఏప్రిల్05, ప్రభాతవార్త*



రాష్ట్ర బీజేపీ పార్టీ అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌ని కారణం లేకుండా అక్రమంగా అరెస్ట్‌చేయడం అప్రజాస్వామికం అని బీజేపీ మండలపార్టీ అధ్యక్షుడు రామోజు నాగరాజు అన్నారు. బుధవారం బండి సంజయ్ అరెస్ట్‌కు నిరసనగా ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధంచేశామన్నారు. అంతకుముందు ముందస్తుగా నాయకులను అరెస్ట్‌చేశారు. వారి వెంట నాయకులు కొణతం పెంటయ్య, మూడు లింగన్ననాయక్ ఉన్నారు.

## జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

*డోర్నకల్, ఏప్రిల్05, ప్రభాతవార్త*



డోర్నకల్ పట్టణంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి విగ్రహానికి మున్సిపల్ వైస్‌చైర్మన్ కోటిలింగం, సిఐ వెంకటరత్నం, సొసైటి చైర్మన్ బిక్షంరెడ్డి, న్యాయవాది రమేష్, కౌన్సిలర్ సంధ్యారాణిరమేష్‌లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బాబూ జగ్జీవన్‌రామ్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దళితుల అభ్యున్నతికోసం ఎనలేని కృషిచేశారని, ఆయన ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు.

## వేసవిలో దాహార్తి తీర్చటం హర్షనీయం

*మరిపెడ, ఏప్రిల్05, ప్రభాతవార్త*

మండు వేసవిలో పాదాచారులకు దాహార్తి తీర్చడం కోసం చలివేంద్రాలు ఏర్పాటు చేయడం హర్షనీయం అని మరిపెడ ఎస్సై పవన్‌కుమార్ అన్నారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలోని మహబూబాబాద్, సూర్యాపేట జాతీయ రహదారిపై విద్యా హెర్బస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన మరిపెడలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలోని ప్రతి ఒక్కరు తొచిన సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీఎం వినోద్, కృష్ణ, వసంత, కోటేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, సుంకరి రవి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దృష్టి మరల్చేందుకే బండి సంజయ్ అరెస్ట్

తొర్రూరు రూరల్, ఏప్రిల్05, ప్రభాతవార్త



రాష్ట్రంలో వరుసగా పరీక్ష పేపర్లు లీకేజి అవుతున్నాయని దీంతో ప్రభుత్వ ప్రతిష్ట మాసకబారుతుందని ప్రజల దృష్టి మరల్చేందుకే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌ని అరెస్ట్ చేశారని బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ పెదగాని సోమయ్య ధ్వజమెత్తారు. బుధవారం బండిసంజయ్ అరెస్ట్‌కు నిరసనగా స్థానిక విశ్రాంతిభవన్ ఎదురుగా బీజేపీ నాయకులు నిరసన చేయడంతో వారిని పోలీసులు అరెస్ట్‌చేశారు. ఈసందర్భంగా పెదగాని సోమయ్య మాట్లాడుతూ.. పదోవ తరగతి పరీక్ష పత్రాలు లీక్‌చేసిన నిందితులను వదిలేసి ప్రజల పక్షాన పోరాడే బండిసంజయ్‌ని అరెస్ట్‌చేయడం అప్రజాస్వామికం అన్నారు. ఇది ముమ్మాటికి నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగుల పాలిట యమపాశంగా మారిందని దుయ్యబట్టారు. వెంటనే బండిసంజయ్‌ని విడుదల చేయాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీనాయకులు పూసల శ్రీమాన్, పరుపాటి రాంమోహన్‌రెడ్డి, బొచ్చు సురేష్, బొమ్మనబోయిన కుమార్, పైండ్ల రాజేష్, కాగు నవీన్, అన్నం మదుసూదన్‌రెడ్డి, రవిబాబు, యాకయ్య, రాజు, శివ, శ్రీకాంత్, సందీప్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపోరుయాత్ర సభకు తరలిన నాయకులు

తొర్రూరు రూరల్, ఏప్రిల్05, ప్రభాతవార్త



తెలంగాణ విభజన చట్టాల హామిల అమలుకై సీపీఐ ఆధ్వర్యంలో గత పదిరోజుల నుండి ఉమ్మడివరంగల్ జిల్లాల్లో ప్రజాపోరుయాత్ర నిర్వహిస్తూ బుధవారం హన్మకొండలో ముగింపు సభ ఏర్పాటుచేయడంతో తొర్రూరు డివిజన్ కేంద్రం నుండి భారీసంఖ్యలో సిసిఐ శ్రేణులు వెళ్లినట్లు సీపీఐ నాయకులు ఓమ బిక్షపతి అన్నారు. ముగింపుసభకు వెళ్లినవారిలో నాయకులు గట్టు శ్రీమన్నారయణ, బందు మహేందర్, మంగళపల్లి మల్లయ్య, వెంకన్న, వీరన్న, లక్ష్మణ్, రమేష్, ఎల్లయ్య, ప్రభాకర్, యాకయ్య, వెంకన్న, వెంకటకృష్ణ, కోటగిరి సంతోష్, కోటగిరి ఏకాంతం తదితరులు ఉన్నారు.

## పేపర్ లీకేజీల పేరుతో ప్రభుత్వాన్ని బదానం చేసేందుకు బీజేపీ కుట్ర

### ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 5:



పేపర్ లీకేజీల పేరుతో ప్రభుత్వాన్ని బదానం చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ అధికార దాహంతో బీజేపీ నాయకులు పోటీ పరీక్షలకు హాజరవుతున్నయువకులు, పదో తరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటం అడడం సరికాదన్నారు. గ్రూప్-2, పదో తరగతి పరీక్ష పసేపర్ లీకేజీల కుట్రలో బీజేపీ నాయకులకే సంంధం ఉంది కానీ బీఆర్ఎస్ నాయకులు ఏ సంబంధం లేదన్నారు. పదో తరగతి పేపర్ లీఏజీలో బీజేపీ నాయకుల పాత్రపై కాంగ్రెస్ పార్టీ నాయకులు మౌనం వీడి మాట్లాడాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్ధుదలు, మున్సిపాల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, బహునూతల నరేందర్, చెరుపల్లి ముత్యాలు, నల్లగొండ సుధాకర్, సురభి రాంబాబు, కేతావత్ బిక్షనాయక్, ప్రసాద్, గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, దొరేపల్లి వెంకన్న, చాపల సైదులు, రామలింగయ్య, కాట్నం నాగరాజుగౌడ్, తిరువలేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జివన్‌రామ్ జయంతి వేడుకలు

తొర్రూరు రూరల్, ఏప్రిల్05, ప్రభాతవార్త



మండలకేంద్రంలో బాబూ జగ్జివన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జగ్జివన్‌రామ్ సంక్షేమసంఘం ప్రధానకార్యదర్శి సోమరపు ఐలయ్య ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆర్డీవో రమేష్, సిఐ సత్యనారాయణ, గుండాల నర్సయ్య, సర్పంచ్ పోసాని పుష్పలీలు జగ్జివన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి కొరకు కేంద్రమంత్రిగా వివిధ శాఖలల్లో సమర్ధవంతంగా పనిచేశారన్నారు. బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికోసం తన జీవితాన్ని అంకితంచేశారన్నారు. దేశంలోని అన్నివర్గాల ప్రజలు భారత రాజ్యాంగంలోని రాజకీయ, సాంఘిక, సమానత్వం కొరకు బాబూ జగ్జివన్‌రామ్ చూపిన బాటలో నడిచి ఆయన ఆశయసాధనకై కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రాంచంద్రయ్య, ఎస్సై సతీష్, ఉపసర్పంచ్ దీకొండ యాకయ్య, సర్పంచ్‌లు బోజ్యానాయక్, కాలునాయక్, రమేష్‌నాయక్, బత్తుల యాకయ్య, పోసాని సంతోష్, నాయకులు మురళికృష్ణ, కిషన్‌నాయక్, బిక్షపతి, రమేష్, బుచ్చరాములు, వెంకన్న, ఉపేందర్, యాకేందర్, సంతోష్, వార్డు సభ్యులు రాము, రవి, శంకర్, యాకయ్య, వెంకన్న, విక్రమ్, టికునాయక్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 5:



మండు వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రజలు పద్వినియోగం చేసుకోవాలని మున్సిపాల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి అన్నారు. అనుముల మండల అర్యవైశ్య మహాసభ అధ్వర్యంలో హాలియా బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన చలివ్దేగన్ని వారు ప్రారంభిచం మాట్లాడారు. వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చుడాపనికి చలివేద్రాలు దోహదపడతాయన్నారు. అర్యవైశ్య మహాసభ అధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమలో మహాసభ మండల అధ్యక్షులు వీరమళ్ల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కొండూరు గణేష్, పాంపాటి శ్రీనివాస్, సంఘం నాయకులు చీదళ్ల లింగయ్య, యాద ఈదయ్య, రేపాల వెంకన్న, కొత్తమాసు శ్రీనివాస్, కొండూరు శోభన్‌బాబు, వెంకటేశ్వర్లు, బచ్చు వెంకన్న, ఊర శ్రీకాంత్, గౌరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## జగ్జివన్‌రామ్ ఆశయసాధనకై కృషిచేయాలి

నెల్లికుదురు, ఏప్రిల్05, ప్రభాతవార్త



డాక్టర్ బాబూ జగ్జివన్‌రామ్ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని జాతీయ మాలమహానాడు పోలిట్‌బ్యూరో చైర్మన్ ఆశోదబాస్కర్, ఎంపిటిసి సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్యలు అన్నారు. బుధవారం బాబూజగ్జివన్‌రామ్ జయంతి సందర్భంగా స్థానిక విశ్రాంతిభవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భారత ఉపప్రధానిగా సేవలందిస్తూ అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచాడన్నారు. మహనీయుల ఆశయాలు కొనసాగాలంటే దళిత, బిసి, మైనార్టీ వర్గాలు సంఘటితంగా పోరాటాలకు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల తిలక్‌బాబు, సిపియం పార్టీ మండల ప్రధానకార్యదర్శి బాబుగౌడ్, సిఐటియు సీనియర్ నాయకులు బిక్షపతి, కిసాన్‌సెల్ అధ్యక్షుడు పూర్ణచందర్, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు చట్ల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్‌పై అవగాహన

పెంచికల్‌పేట్ ,ప్రభాతవార్త:



పెంచికల్ పేట్ మండలంలోని ఎల్కపల్లి, కొత్తగూడ గ్రామస్థులకు ఎస్ఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ మెంబర్ ఇంటర్నెట్ ద్వారా జరుగుతున్న మోసాలపై గ్రామస్థులకు వివరించారు. మొబైల్స్‌కి లింక్స్ పంపిస్తు ఓటీపీ అడిగి బ్యాంకులో అకౌంట్స్ ఖాలీ చేస్తున్నారు అని తెలియని వాళ్లకు ఆధార్ నెంబర్ కానీ ఓటీపీలు కానీ షేర్ చేయొద్దని హెచ్చరించారు. అలాగే క్రికెట్ ఆన్‌లైన్ బెట్టింగ్స్‌లో మోసపోవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఏఎస్ఐ కానిస్టేబుల్ హరీష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సీపీఆర్‌పై అవగాహన

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



భైంసా ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కాశీనాథ్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా బుధ వారం రోజు భైంసా డాక్టర్ అసో సియేషన్ హాల్‌లో సీపీఐఆర్‌పై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందికి సీపీఆర్‌పై శిక్షణ ఇచ్చారు. నిజామాబాద్ మెడికల్ కళాశాల నుంచి మెడిసిన్, పిడియాట్రిక్, ఆర్థోపెడిక్ విభాగంలో పోస్టు గ్రాడ్యుయేషణ్ చేస్తూ శిక్షణలో భాగంగా భైంసా ఆసుపత్రిలో సేవలు చేస్తున్న డాక్టర్‌లు ప్రణయ్, వినయ్, రవికుమార్, సిపిఆర్ శిక్షణ ప్రొగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ముష్కం రామకృష్ణగౌడ్, భైంసా డాక్టర్స్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ కుమార్

# బండి సంజయ్ అరెస్టుపై నిరసన



**కేసముద్రం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

బిజెపి రా ష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బిజెపి మండల నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో నిరసన తెలుపుతున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బిజెపి దాని అనుబంధ సంఘాల జిల్లా నాయకులు రామడుగు వెంకటాచారి, రడం వెంకన్నలు మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ నియంత పాలనను కొనసాగిస్తున్నదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపుతున న్న వారి గొంతులు నొక్కె ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి నాయకులపై బిఆర్ఎస్ తన దాష్టీకాన్ని ప్రదర్శిస్తున్నదన్నారు. అక్రమ అరెస్టులతో భయపెట్టే ప్రయత్నం చేస్తున్నదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని కుటిల యత్నాలు చేసినా బిజెపి ప్రజల పక్షాన నిలుచొని పోరాటాలు చేస్తుందన్నారు. అరెస్టయిన వారిలో వీరితో పాటు మండల కార్యదర్శి గాంతి వెంకటరెడ్డి, బోగోజు నాగేశ్వరచారి, ఓలం శ్రీనివాసరావు, మల్యాల రాములు, జాటోతు నరేష్, కరుణాకర్, నాగేశ్వర్‌రావు, రమేష్‌లు ఉన్నారు.

## బండి సంజయ్ అరెస్ట్‌కు నిరసనగా రాజుపేటలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ అక్రమ అరెస్టు నిరసిస్తూ మంగపేట మండలం రాజుపేట గ్రామంలో ఏటూరునాగారం నుండి బూర్గంపహాడ్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేసి, కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మల్రెడ్డి సుధాకర్‌రెడ్డి, లంకరాజు, మండల ఉపాధ్యక్షులు ఆవుల సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి వేణు, మండల యువ మోర్చా అధ్యక్షుడు తోడేటీ నవీన్, మండల గిరిజన మోర్చా మండల నాయకులు బాబు, రాజుపేట బూత్ కమిటీ అధ్యక్షులు పొద తేజ, యువమోర్చా నాయకుడు సాయి, మండల నాయకులు తొండపు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

**-సర్పంచ్ కావిరి పద్మ**




**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

బుట్టాయిగూడెం గ్రామపంచాయతీలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు సర్పంచు కావేరి పద్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని, దళిత సామాజిక అభివృద్ధికి గొప్ప సేవలు అందించారని కొనియాడారు. దేశ స్వతంత్రం సమరయోధుడిగా రాజకీయవేత్తగా సామాజిక సమానత్వం కోసం ఆయన జీవితకాలం పోరాటం చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నేత కావేరి, చిన్ని కృష్ణ, బుట్టాయిగూడెం ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ సునార్కాని నరసింహారావు, అంగన్వాడీ టీచర్స్ జ్యోతి, రమాదేవి శోభన్‌బాబు, మాజీ సర్పంచ్ మహంకాళి, జనగం రవీందర్, కుమ్మరి కొండుగుర్ల వెంకటయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎస్సీ సెల్ మావూరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఆర్.ఎం ఫౌండేషన్ ఔదార్యం

**ఒక్కొక్క విద్యార్థికి రూ.10 వేలు అందజేత**



**ములుగు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :**

మండలంలోని జడ్పీహెచ్ఎస్ జంగాలపల్లి మరియు ఎంపీపీఎస్ జంగాలపల్లి పాఠశాలల్లో చదువుతున్న పేద కుటుంబానికి చెందిన బాలికలకు ఉన్నత పాఠశాలలో చదువుచున్న నిరుపేద కుటుంబానికి చెందిన ముగ్గురు బాలికలకు, ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఇద్దరికి మొత్తం ఐదుగురికి ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున నగదును అదే గ్రామానికి చెందిన సజ్జన రమేష్ తల్లిదండ్రులైన ఎస్ఆర్ఎం ఫౌండేషన్ గోపాలపురం స్మారకార్థం ఇచ్చి తన ఔదార్యం చాటుకున్నారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్. వీరెందర్, బి. వీరభద్రయ్య, బి. సుధాకర్, కె. అరుణకుమారి, ఎమ్డీ. హమీద్, ఎల్. విజయ్, పీఈటి ఆర్. కృష్ణమూర్తి, బి. మంజుల పాల్గొన్నారు. కాగా గొప్ప మనస్సుతో విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించిన ఎస్.ఆర్.ఎం పౌండేషన్‌కు ప్రధానోపాధ్యాయులు వీరెందర్ కృతజ్ఞతులు తెలిపారు.

## మాడ్గులకు జడ్పీ వైస్ చైర్మన్ పరామర్శ

**వెంకటాపూర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :**



డిసిసిబి డైరెక్టర్ మాడ్గుల రమేష్‌ను ఆయన స్వగ్రామంలో జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి బుధవారం పరామర్శించారు. గత కొని రోజుల క్రితం మాడ్గుల రమేష్ తండ్రి మాడ్గుల ఓదెలు మృతి చెందడంతో ఆమె గ్రామానికి వచ్చి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆమె వెంట బిఆర్స్ బిసి సెల్ జిల్లా అధ్యక్షులు రాసమల్ల సురేందర్, జాకారం సర్పంచ్ దాసరి రమేష్, నాయకులు సంపత్, భద్రయ్య, గాజుల సాంబయ్య, రాజు, నర్సయ్య, భాస్కర్, సాంబయ్య సూత్రపు కర్ణాకర్ తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు సాయం



**గంగారం, ఏప్రిల్ 5, ప్రలభాతవార్త**

మండలంలోని జంగాలపల్లి, కాటినాగారం గ్రామాలలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలకు కోమట్లగూడెం కోదండరామాలయ కమిటీ చైర్మన్ సైప సురేష్ ఆధ్వర్యంలో సాయం అందించారు. జంగాలపల్లిలో మృతి చెంది ధనసరి సారయ్య, కాటినాగారంలో మృతి చెందిన ఈసం పాపయ్య కుటుంబ సభ్యులను బుధవారం వారు పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి బియ్యంతో పాటు నగదును అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రతాపని శ్రీకాంత్, సంతోష్, పల్లె సురేష్, గిరగాని రవి, సర పంచ్ సుగుణలక్ష్మయ్య, జనగం వెంకన న్న, కాసులకృష్ణ, తల్లా అశోక్, సారయ్య, రాములు, నరేష్ పాల్గొన్నారు.

## మార్కెట్ డైరెక్టర్‌కు సన్మానం



**కేసముద్రం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

కేసముద్రం వ్యవసాయమార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నూతనంగా నియామకమైన కూన భద్రాద్రిని మునూ న్నరుకాపు సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈమేరకు అమీనాపురంలోని ఆ సంఘ భవన నిర్మాణ స్థలం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి చందా గోపి, కమటం స్వామి, సింగంశెట్టి యాకాంతం, కమటం శ్రీనివాస్, రావుల మురళి, దామరకొండ ప్రవీణ్‌కుమార్, తుంపిల్ల శ్రీనివాస్, గుంజపొడుగు కొమ్మన్న, సుందర్ వెంకన్న, కమటం పెద్దస్వామి, పిన్ని రాము తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రంలో జగ్జీవన్‌రాం జయంతి



**కేసముద్రం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

బాబా జగ్జీవన్‌రాం 115వ జయంతిని పట ్టణ అంబేడ్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అంబేడ ్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగీ ్జవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణ కమిటి అధ్యక్షుడు జెల్లంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జగ్జీవన్‌రాం జీవితాన్ని నేటి యువతరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. దేశంలో కుల వ్యవస్థ నిర్మూలనకు ఆయన ఎనలేని కృషి చేసారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జెల్లంపల్లి సుధాకర్, మిట్టగడుపుల ఆనందం, జలంధర్, మహేందర్, నరేష్, యాకస్వామి, సుధాకర్ పాల్గొన్నారు.

# దేశానికి ఆదర్శం తెలంగాణ అభివృద్ధి సంక్షేమ పథకాలు

### ఊహించని విధంగా నియోజకవర్గ అభివృద్ధి

### రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



కొడకండ్ల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : మండలంలోని బోడోని కుంట తండా రామవరంలోజరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాల్లో రాష్ట్ర పంచాయిరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉషాదయాకర్‌రావు పాల్గొని మాట్లాడుతూ దేశంలో గతంలోస్థానిక సంస్థల చరిత్రలో లేనంతగా ఈరోజు తెలంగాణ గ్రామాలు దేశానికి ఆదర్శంగా ఉన్నాయని, నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యే అయ్యానని దయాకర్‌రావు అన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో మంత్రి అయ్యానని, గ్రామాలను అభివృద్ధి చేసే అరుదైన అదృష్టం తనకు దక్కిందన్నారు. ఒక్కో గ్రామానికి కోటిరూపాయలకు పైగా నిధులు ఖర్చుపెట్టి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఇంకా మిగిలే ఉంటుందని, అర్హులైన పేదలందరికి ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపడుతానని, నన్ను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటా అన్నారు. ఆత్మీయ సమ్మేళనాలలో ఆయా గ్రామాల పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు, పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు గ్రామాల వారీగా పార్టీ ముఖ్యులు, నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. వారితో తమ ఆత్మీయతను చాటుకున్నారు. అనంతరం సీఎంకేసార్ సందేశాన్ని ఆత్మీయ సమ్మేళనంలో చదివి వినిపించారు. అనంతరం గ్రామాల వారిగా ప్రభుత్వం పార్టీ పరంగా జరుగుతున్న అభివృద్ధికి సంబంధించిన వివరాలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిదులు, పార్టీనేతలు, ముఖ్యులు, కార్యకర్తలు,యువత విభాగం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు

### మహనీయుల ఆశయాలను స్మరించుకుందాం ...

### జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య

ములుగు జిల్లా ప్రభాతవార్త: బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశం మందిరంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణఆదిత్య, ములుగు శాసనసభ్యురాలు ధనసరి అనసూయ(సీతక్క), గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, అదనపు కలెక్టర్లు ఇలా త్రిపాఠి, వైవి గణేష్‌లో కలిసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు సీతక్క, గ్రంధాలయ చైర్మన్ గోవిందనాయక్‌లు మాట్లాడుతూ.. మహనీయుల యొక్క చరిత్ర తెలుసుకోవాల్సి న ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రతిరోజు మహనీయుల యొక్క కృషిని స్మరిస్తూ వారిలా ఎదగడానికి కష్టపడాలని విద్యార్ధులకు సూచించారు. మహనీయులాగా ఎదగాలంటే అందుకు తగిన ఆయుధం చదువు ఒకటేనని, విద్యార్ధులు ఉన్నత చదువుతో రాణించాలని అన్నారు. మహనీయులు బ్రిటిష్ వారి పాలనలో వారి జీవితాన్ని నియంత్రణ చేసుకొని ఉన్నత ఆశయం కోసం ముందుకు సాగారని గుర్తు చేశారు. మహనీయులు డాక్టర్ బి.ఆర్.అంబద్కేర్, జ్యోతి బా పూలే, డాక్టర్ జగ్జీవన్ రామ్ పుట్టిన మాసం ఏప్రిల్ మాసం అని అన్నారు. అంతకు ముందు వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు మాట్లాడారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు, మహనీయుల జీవిత చరిత్రలపై పాటుల పాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే.రమాదేవి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య, ఇంచార్జ్ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎస్.లక్ష్మణ్, డివిజనల్ పంచాయతీ అధికారి దేవరాజ్, మలుగు తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స మానిటరింగ్ కమిటీ సభ్యులు చుంచు రవి, జన్ను రవి, రాసమల్ల సుకుమార్, ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షులు మంజూల బిక్షపతి గౌడ్, మాజీ సర్పంచ్ గుగ్గిల సాగర్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇరుగ పైడి, నెమలి నరసయ్య, బుర్రి సతీష్, శ్యామ్‌బాబు, కరుణాకర్, నేతకాని సంఘం నాయకులు కాంతారావు, ఆదివాసీ నాయక పోడ్ సంఘం నాయకురాలు త్తేనేని సరోజన, మాదిగ దండోరా నాయకులు బోడ రాములు, సకల ఉద్యోగుల సంఘం నాయకులు గుల్ల గట్టు సంజీవ, మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ల భద్రయ్య, మాల మానాడు నాయకులు గోస్కుల రాంబాబు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, రేషన్ డీలర్లు, మహిళా సంఘాల గ్రూప్ సభ్యులు, విద్యార్ధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కష్టాల్లో గ్రామ ప్రథమ పౌరురాలు

### తెచ్చిన అప్పులు తీర్చలేక.. చేసిన పనులకు బిల్లులు రాకపాయో

### కూలీగా మారిన సర్పంచ్ ఉప్పలమ్మ





మరిపెడ, ఏప్రిల్05, ప్రభాతవార్త గ్రామానికి ఆమె ప్రథమ పౌరురాలు.. ఆమె పుట్టెడు కష్టాలతో దు:ఖాన్ని దిగమింగుతూ గ్రామానికి సేవ చేస్తూ.. దినసరి కూలీగా పనిచేస్తూ.. కుటుంబాన్ని పోషిస్తున్న వైనం మండలంలోని వెంకంపాడు గ్రామంలో నెలకొంది. వివరాల్లోకి వెళితే.. తెలంగాణ రాష్ట ప్రభుత్వం 500 జనాభా కలిగిన తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా గుర్తించిన క్రమంలో తాళ్లఊకల్ గ్రామం నుండి వెంకంపాడును నూతన గ్రామపంచాయతీగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 500జనాభా 560ఓటర్లు ఉన్నారు. 2019జనవరి25న గ్రామసర్పంచ్‌గా తప్పెట్ల ఉప్పమ్మవెంకన్నలు ఎన్నికయ్యారు. నూతన గ్రామపంచాయతీకి సర్పంచ్‌గా కావడం వారు ఆనాడు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కాని ఆ సంతోషం ఎన్నోరోజులు నిలువలేదు. సర్పంచ్ ఎన్నికల్లో పెట్టిన ఖర్చులు పూర్చలేక తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా భారమై కుటుంబం దీనాస్థితిలో నెట్టివేయబడిందని దళిత సర్పంచ్ తప్పెట్ల ఉప్పమ్మవెంకన్న ఆవేదన వ్యక్తం చేశారు. హైద్రాబాద్‌లో నీడపట్టున ఉన్నా నేను సుఖమైన జీవితాన్ని వదిలి, కష్టాల కడలిలో కరిగిపోతున్నామని ఆమె కన్నీరు మున్నీరై విలేఖరులతో తనబాధను పంచుకున్నారు. గతంలో మేము హైద్రాబాద్‌లో మాసబ్‌ట్యాంక్ ఏరియాలో వైజాగ్ మాజీ ఎమ్మెల్యే మల్ల విజయ్ ప్రసాద్ వద్ద మా ఆయన గేటు వాచ్‌మెన్‌గా పనిచేస్తూ పిల్లలను చదివించుకుంటూ జీవనం కొనసాగించినట్లు పెర్కొన్నారు. ఈ క్రమంలో సంతోషంగా జీవితాన్ని పొందుతున్న సమయంలో గ్రామంలో సర్పంచ్‌గా పోటీచేయాలని అవకాశం మీకే ఉందని గ్రామపెద్దలు ఆశ చూపించారన్నారు. ప్రజలకు సేవచేసే భాగ్యం కలుగుతుందని భావించి పట్టణాన్ని వదిలి గ్రామానికి వచ్చినట్లు ఆమె తెలిపారు. బిడ్డ పెళ్లికోసం నిలువ చేసుకున్న డబ్బులు సరిపోక మరికొన్ని డబ్బులు అప్పుతెచ్చి ఎన్నికల్లో ఖర్చుచేసినట్లు తెలిపారు. గత మూడు సంవత్సరాలు అరకొరగా నిధులు రాగా, చేసిన పనులకు బిల్లులు రాక ఆర్థికంగా చితికిపోతున్నామన్నారు. నెల నెలా వచ్చే బిల్లు ట్రాక్టర్ ఈఎంఐ, సిబ్బంది జీతాలు, కరెంటు బిల్లులకు సరిపోయేవి కాదని పెర్కొన్నారు. సర్పంచ్‌కి కావాల్సి న గౌరవ వేతనం నెల నెల అందడంలేదని, పెళ్లీడుకొచ్చిన బిడ్డ పెళ్లి చెద్దామంటే పైసలు లేవు, సెంటు భూమి కూడా లేదు, ఇల్లు వస్తదని ఆశతో ఉన్న ఇల్లును నెలమట్టం చేసి వాకిట్లో రేకులషెడ్డు వేసుకున్నట్లు బాధతో వాపోయారు. గట్టిగా చుట్టాలు వస్తే ఉండటానికి సరైన తావులేదని, అప్పువారు ఇంటిచుట్టూ తిరిగిపోతుంటే పరువుపొతుందని కన్నీరుమున్నీరుగా ఆమె విలపించారు. ఇంట్లో పూటగడవని పరిస్థితిలో మిర్చి వేరడానికి ఎండలో రూ.200తో కూలికి వెళ్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు ఉన్నప్పుడు మాత్రం సమావేశాల్లో పాల్గొంటున్నట్లు వివరించింది. దినసరి కూలిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నానన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించాలని గౌరవ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ కృషితో వారి ఆధ్వర్యంలో చేసిన గ్రామపంచాయతీ అభివృద్ధి పనుల బిల్లు సుమారు 7లక్షల రూపాయలు ప్రభుత్వం నుండి రావాలని, వాటిని వెంటనే ఇప్పించాలని, అంతేగాక మా గ్రామానికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని, దళితబంధు పథకాన్ని వర్తింపచేయాలని ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వాన్ని వేడుకుంది.

# బీఆర్ఎస్‌లోనే ఇంటి దొంగలున్నారు.. జాగ్రత్త!

### వచ్చే ఎన్నికల్లో ఒడించేందుకు కట్రలు చేస్తున్నారు

### కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి

### ఆత్మీయసమ్మేళనంలో సంచలన వ్యాఖ్యలు : ఎమ్మెల్యే రెడ్యానాయక్



మహబూబాబాద్, ఏప్రిల్05, ప్రభాతవార్త రాష్టంలోని బీఆర్ఎస్ నాయకులలో, కార్యకర్తల్లో వర్గవిబేదాలు లేకుండా అందరు ఒక్కత్రాటిపైకి వచ్చి పనిచేయాలనే ఉద్దేశ్యంతో సిఎం కేసీఆర్ ఆత్మీయసమ్మేళనాలను ప్రవేశపెట్టాడు. అందులో భాగంగా బుధవారం కురవి మండలంలోని అయ్యగారిపల్లిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయసమ్మేళనాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమ్మేళనంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరై మాట్లాడుతూ.. నేను సర్పంచ్‌స్థాయి నుండి ఎమ్మెల్యేస్థాయి వరకు ఎదిగానంటే అది ప్రజల ఆశీర్వాదమే అన్నారు. వారి అభిమానంతోనే ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా పనిచేశానన్నారు. నన్ను కాదని ఒకసారి వేరేవారిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంలో కనీసం ఒక్క బోరుకూడా వేయలేకపోయారని, కరెంటు స్థంబం కూడా వేయలేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీలోనే ఇంటిదొంగలు ఎక్కువగా ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో నన్ను ఒడించడానికి కుట్రలు చేస్తున్నారని ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజల దీవెనలు నాకు ఉన్నాయని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎలాంటి విషయాలకు లోంగుబాటు కాకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. నేను ఎమ్మెల్యేగా గెలిచేనాటికి నియోజకవర్గంలో ఏ ఊరికి వెళ్లాలన్నా కనీసం రోడ్డుకూడా లేదని అన్నారు. ఇప్పుడు ప్రతి తండాకు, గ్రామానికి తారురోడ్డు, మంచినీటి సౌకర్యం, సైడ్‌డ్రైనేజీలు, వీదిదీపాలు, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు గ్రామాలకు కావాల్సి న అన్నిరకాల అభివృద్ధి పనులు చేయించానని ఇప్పుడు ఏ గ్రామాన్ని చూసినా నిండుకుండలా కనిపిస్తుందని ఆనందాన్ని వ్యక్తంచేశారు. సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ది పథకాల ద్వారా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అడవుల ప్రగతే లక్ష్యం

### పోడుభూములు నరికి వేత, ఆక్రమణలకు సహించం

### అడవుల రక్షణకు అందరం బాధ్యతగా పనిచేయాలి

### భూ ఆక్రమణ, అనుమతి లేని ఫారెస్టు భూముల్లో కట్టడాలు నిషేధం

### జిల్లా పాలన అదికారులు, తోటి ఉద్యోగులతో కలిసి పనిచేయాలి

### బాధ్యతాయుతంగా పనిచేయడమే మా లక్ష్యం

తాడ్వాయి, ప్రభాతవార్త :



అడువులను కాపాడే విధంగా బాధ్యతలను నిర్వహించాల్సి న ఉంటుందని, అదే లక్ష్యంగా పనిచేయాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కొత్తగా బాధ్యతలు చేపట్టిన డీఎఫ్‌వో రాహూల్ కిషన్ జాదవ్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గడిచిన నెల రోజుల కాలంగా జరిగిన విషయాలన్ని తమ సిబ్బంది దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. పోడు భూములు, భూ ఆక్రమణలు ఇందులో రాజకీయం సహించేది లేదన్నారు. పొలిటికల్‌ను దరి చేరకుండా పటిష్ట చర్యలు చట్టపరంగా ఉంటాయన్నారు. అడవుల రక్షణకు అందరం బాధ్యతగా పనిచేయాలన్నారు. అప్పుడే అరమెరికలు లేకుండా లోటుపాట్లు ఏర్పడకుండా అడవుల అభివృద్ధికి అందరం కలిసిగట్టుగా పనిచేసిన వారం అవుతామన్నారు. అడవుల్లో భూ ఆక్రమణ, ఫారెస్టు భూముల్లో అనుమతి లేని కట్టడాలి వంటివి నిషేధం అన్నారు. అడవి చట్టాలకు అడ్డుపడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. తమ తోటి జిల్లా పాలన అధికారులు ఇతర శాఖల ఉన్నతాధికారులతో సమానంగా పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. బాధ్యతాయుతంగా పనిచేయడమే మా లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన కొన్ని మార్పుల్లో పొలిటికల్ ఎంటర్ అయిన విధానాన్ని కింద్రి స్తాయి అధికారులు తమ దృష్టికి తీసుకువచ్చారు. అటవీ శాఖలో కొన్ని మార్పులు, చేర్పులు చేయడం వలన కొన్ని లోటుపాట్లు ఏర్పడ్డాయని, ప్రభుత్వం కూడా అడవి చట్టాలను గౌరవించాలని, అప్పుడే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. పోడు భూముల విషయం ఇంకా కొలిక్కి రాలేదని ప్రభుత్వం నుండి ఆదేశాలు వస్తే చట్టపరంగా వాటిని పరిశీలిస్తామన్నారు. అన్ని వర్గాల ప్రజలు అపోహాలు పెట్టుకోవద్దని సూచించారు. ఇక నుండి అడవీ చట్టాలను ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. అడవుల జోలికి ఎవరైనా వస్తే పై ఉన్న ఉన్నధికారుల దృష్టికి తీసుకెళ్ళామని అన్నారు.